



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
గురువారం, ఫిబ్రవరి 15, 2024 పేజీలు 11

### మున్సిపల్ చైర్ పర్సన్ పై
# అవిశ్వాసం సెగ?



వేములవాడ, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) : వేములవాడ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు పలువురు కాంగ్రెస్ లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారని జోరుగా చర్చ నడుస్తోంది. గత కొద్ది రోజులుగా మున్సిపల్ ఉపాధ్యక్ష ఎన్నిక నేపథ్యంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ క్యాంపులు నిర్వహించారు. బీఆర్ఎస్ కు చెందిన ఓ కౌన్సిలర్ ఉపాధ్యక్ష పదవి ఆశించి, 16 మంది సభ్యులతో క్యాంపు నిర్వహించారు. ఈ నెల 12న నిర్వహించాల్సిన ఉపాధ్యక్ష ఎన్నిక చివరి నిమిషంలో ఎన్నిక వాయిదా పడడంతో కంగుతిన్న బీఆర్ఎస్ కౌన్సిలర్లు పలువురు కాంగ్రెస్ లో చేరేందుకు సన్నద్ధమైనట్లు గుసగుసలు మిగతా 2లో..

- కాంగ్రెస్ లోకి దూకేందుకు బీఆర్ఎస్ కౌన్సిలర్లు సిద్ధమయ్యారని జోరుగా చర్చ!
- అడ్డుకునేందుకు బీఆరెస్ నాయకుల అనాసక్తి!
- ఉపాధ్యక్ష పదవి వాయిదా పడడంతో పరిణామాలు తారుమారు
- కౌన్సిలర్ల చేరిక నిజమైతే మరింత బలపడనున్న కాంగ్రెస్

### వైద్యుల నిర్లక్ష్యంతో
# బాలింత మృతి
### న్యాయం చేయాలంటూ హాస్పిటల్ ఎదుట మృతురాలి బంధువుల ఆందోళన



- డాక్టర్ల నిర్లక్ష్యంతోనే మానస మృతి
- అధిక మత్తు డోస్ తోనే నిండు ప్రాణం బలి
- డాక్టర్ల సరిఫికెట్లు రద్దు చేయాలి..
- ముగ్గురు డాక్టర్ల పై చర్యలు తీసుకోవాలి
- స్పందించని జిల్లా వైద్యాధికారులు
- బీఎస్పీ పార్టీ నాయకులు వాసాల రామస్వామి

జమ్మికుంట,ఫిబ్రవరి14(ప్రజా జ్యోతి): ఓ గర్భిణీ ప్రసవానికి ప్రవేట్ ఆసుపత్రికి రాగ మృతి చెందడంతో వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే మృతి చెందిందంటూ మృతిరాలి బంధువులు ఆసుపత్రి ముందు ధర్నాకు దిగిన సంఘటన జమ్మికుంట పట్టణంలో చోటు చేసుకుంది. మృతురాలి బంధువుల చెప్పిన వివరాలు ప్రకారం వీణవంక మండలం శ్రీరాములపేట గ్రామానికి చెందిన మ్యాడగోని మానస (24) పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామానికి చెందిన జొంగోని ప్రశాంత్ కు వివాహం జరిగింది.మానస రెండో ప్రసవం కోసం సోమవారం పట్టణం లోని శ్రీరామ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ కి తీసుకువచ్చారు. ఆపరేషన్ అనంతరం మానస కు విపరీతంగా నొప్పులు రావడంతో పాటు లోబీపీ ఏర్పడిన విషయాన్ని వైద్యుల దృష్టికి తీసుకెళ్లగా నిర్లక్ష్యంగా వ్యవహరించారని మృతురాలి బంధువులు ఆరోపించారు. మంగళవారం ఇక్కడి వైద్యులు మానస ను వరంగల్ లోని మరో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ కు తరలిస్తున్న క్రమంలో మృతి చెందింది. మానస మిగతా 2లో..



# లోక్ సభ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు జరగాలి
### కలెక్టర్ పమేలా సత్పతి

వేములవాడ, ఫిబ్రవరి 14, (ప్రజా జ్యోతి): రానున్న కరీంనగర్ లోకసభ ఎన్నికల కౌంటింగ్ కొరకు పకడ్బందీ ఏర్పాట్లు జరగాలని జిల్లా కలెక్టర్ పమెలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ డిగ్రీ కళాశాలలో లోకసభ ఎన్నికల కౌంటింగ్ కొరకు ఏర్పాట్లను కమీషనర్ ఆఫ్ పోలీస్, అదనపు కలెక్టర్ మరియు కరీంనగర్ పార్లమెంట్ నియోజవర్గం పరిధి లోని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో కలిసి మిగతా 2లో..



## లోక్ సభ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు జరగాలి

మొదటిపేజీ తరువాయి..

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధి లోని కరీంనగర్, మానకొండూర్, హుజురాబాద్, వేములవాడ, రాజన్న సిరిసిల్లా, చొప్పదండి మరియు హుస్నాబాద్ నియోజక వర్గాలకు సంబంధించిన ఎన్నికల కౌంటింగ్ ను జిల్లా కేంద్రంలోని ఎస్. ఆర్. ఆర్. కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని, వాటి కొరకు ముందుగానే పకడ్బందీ ఏర్పాట్లు జరగాలని సూచించారు. అసెంబ్లి ఎన్నికల కౌంటింగ్ జరిగినట్లుగానే ఎంట్రి, ఎగ్జిట్ లు ఉండాలని పార్టీ ప్రతినిధులకు సిబ్బందికి వేరువేరుగా కౌంటింగ్ కేంద్రంలోకి ప్రవేశించేలా ఏర్పాట్లు జరగాలని తెలిపారు. అనంతరం కళాశాలలో కౌంటింగ్ కొరకు పలు గదులను పరిశీలించి పలు సూచనలను అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపి అభిషేక్ మహంతి, ఆదరపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, టౌన్ ఎసిపి నరేందర్ 7 నియోజక వర్గాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు మహేశ్వర్, రాజు, మధుసూదన్ రావు, ఆనంద్ కుమార్, ఇతర అధికారులు సిబ్బంది పా ల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్‌పై అవిశ్వాసం సెగ?

మొదటిపేజీ తరువాయి..

వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ఆది శ్రీనివాస్ దగ్గరికి ఆరుగురు బీఆర్ఎస్ సభ్యులు వెళ్లి కలిసి, తమను పార్టీలోకి తీసుకోవాలని కోరినట్లు సమాచారం. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ సిద్ధాంతానికి కట్టుబడి పని చేశామని, తమపై వ్యక్తిగత ద్వేషం ఏమీ లేదని చెప్పుకున్నట్లు వినికిడి. ఆ బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ లోకి చేరేందుకు ఆది శ్రీనివాస్ సానుకూలంగా స్పందించినట్లు పలువురి నోట వ్యక్తమవుతోంది. ఇదిలావుంటే రానున్న రోజుల్లో మున్సిపల్ అధ్యక్షురాలిపై అవిశ్వాసం పెట్టాలని కూడా ఆ సభ్యులు చర్చించినట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు చర్చలు జరుపుతున్నప్పటికీ ఆపార్టీ లో ఉన్న నాయకులు అనాసక్తి చూపిస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఈ సభ్యుల చేరికతో పట్టణంలో కాంగ్రెస్ మరింత బలపడనున్నట్లు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## ఎంపీడీవో గా పదవి బాధ్యతలు స్వీకరించిన బి.శైలజ రాణి



రామగిరి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) :రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో రామగిరి మండలం నూతన ఎంపీడీవో గా బి.శైలజ రాణి బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. వీరిని ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ శాలువా సన్మానించి, స్వీట్ తినిపించి స్వాగతం తెలిపారు. సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యంతో బాలింత మృతి

మొదటిపేజీ తరువాయి..

మృతికి జమ్మికుంట వైద్యులే కారణం అంటూ మృతదేహంతో శ్రీరామ మల్టీస్పెషల్టి హాస్పిటల్ ఎదుట ధర్నాకు దిగారు.విషయం తెలుసుకున్న జమ్మికుంట టౌన్ ఇన్చార్జి సీఐ సురేష్, హుజురాబాద్ రూరల్ సీఐ సంతోష్ లు పోలీసు బలగాలతో ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. తన భార్య చావుకు మత్తు వైద్యుడు సుధాకర్ రావు, శ్రీరామ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు రాణి, రాములు కారణమని, మత్తు డోసు ఎక్కువ ఇవ్వడంతో పాటు, పైన పేర్కొన్న ఇద్దరు వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మానస మృతి చెందిందని భర్త శ్రీకాంత్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా ఈ విషయంపై ఆసుపత్రి వైద్యులను వివరణ కోరేందుకు ప్రయత్నించగా వైద్యులు అందుబాటులో లేరు.

**మత్తు ఇంజక్షన్ అధిక డోస్ ఇచ్చిన సుధాకర్ రావుని కఠినంగా శిక్షించాలి..హాస్పటల్ సీజ్ చేయాలి..**

ప్రసవానికి వచ్చి శ్రీరామ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ల నిర్లక్ష్యంతో మృతి చెందిన మానస విషయాన్ని తెలుసుకొని సంఘటన స్థలానికి వచ్చిన బహుజన సమాజ్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు వాసాల రామస్వామి మాట్లాడుతూ మానస ప్రసవానికి రాగా ఆరోగ్యపరమైన వైద్య పరీక్షలు అన్నీ చేసి ప్రసవానికి అన్ని రకాలుగా బాగానే ఉందని చెప్పి వైద్యం ప్రారంభించిన డాక్టర్లు మృతురాలు మానస కి అత్యధిక డోస్ మత్తు ఇంజక్షన్ ఇవ్వడం ద్వారానే ఆమె ఆరోగ్య పరిస్థితి ఇబ్బందికరంగా మారిందని అది గమనించిన డాక్టర్లు మెరుగైన వైద్యం కోసం వరంగల్ లోని అజార హాస్పిటల్ కి తీసుకెళ్లాలని సూచించారని, అక్కడ వైద్యం చేసినప్పటికీ మృతురాలి మానస ఆరోగ్య పరిస్థితి మెరుగుపడక పోవడంతో హైదరాబాద్ కి తరలిస్తుండగా మార్గమధ్యంలో మానస మృతి చెందిందని ఆరోపించారు.. మత్తు ఇంజక్షన్ ఇచ్చిన జమ్మికుంట మమత హాస్పిటల్ కి చెందిన డాక్టర్ సుధాకర్ రావు ని చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, అతనితో పాటు ప్రసవానికి ఆపరేషన్ చేసిన డాక్టర్ రాణి, హాస్పిటల్ యజమాని డాక్టర్ రాము ల డాక్టర్ సర్టిఫికెట్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.. ఇట్టి సంఘటన విషయాన్ని డిహెచ్ఎంఓ కరీంనగర్ వారికి ఫిర్యాదు చేసినప్పటికీ వస్తున్నామని చెప్పి కాలయాపన చేశారే తప్ప సమయానికి వచ్చి మృతురాలి కుటుంబానికి న్యాయం చేయలేదని డాక్టర్లపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇప్పటికైనా మృతురాలు మానస కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.. డాక్టర్ల నిర్లక్ష్యంతో ఒక భర్తకు భార్య, పిల్లలకు తల్లి లేకుండా చేసిన డాక్టర్లపై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.





## పాత్రికేయ వృత్తికి వన్నెతెచ్చిన జబ్బార్ ఖాన్



**మాజీ సర్పంచ్ ఎండి మంజూర్.**

రామగిరి, ఫిబ్రవరి 14 ( ప్రజాజ్యోతి) :పాత్రికేయ వృత్తికే వన్నెతెచ్చిన ఘనత జబ్బార్ ఖాన్ కు దక్కుతుందని రామగిరి మండలం లొంక కేసారం మాజీ సర్పంచ్ ఎండి మంజూర్ అన్నారు. జబ్బార్ ఖాన్ కు ఇటీవల బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ నిర్వాహకులు పులిపాక దేవా ఆధ్వర్యంలో 2024 ఉత్తమ జర్నలిస్టు అవార్డు పలువురి చేతుల మీదుగా జబ్బార్ ఖాన్ అందుకున్నారు. దీంతో మంజూర్ తో పాటు అలీమ్ పాషా, మోయిన్ పాషా, ప్రదీప్, మతిన్ ఖాన్ ,అల్ఫాన్ ఖాన్ లు జబ్బార్ ఖాన్ ను పూలమాలవేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మంజూర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో ఉంటూ నీతి నిజాయితీగా వార్తలు రాయడం జరిగిందని అన్నారు. అలాగే జబ్బార్ ఖాన్ మా కుటుంబ సభ్యులు అయినందున మాకు కూడా గర్వంగా ఉందని స్పష్టం చేశారు. పార్టీలకతీతంగా ఎన్నో వార్తలు రాశారని ఆయన రానున్న రోజుల్లో మరిన్ని అవార్డులు తీసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఆపద సమయంలో అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి జబ్బర్ ఖాన్ అని కొనియాడారు.



## ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీ

రామగిరి ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) : రామగిరి మండలంలోనీ ఎరువుల దుకాణాలపై జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆది రెడ్డి, ఏఓ బుక్యా మోహన్ నాయక్ తో కలిసి బుదవారం ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా ఎరువు దుకాణాల లైసెన్సు వివరాలు, ఎరువుల స్టాక్ పుస్తకాలను పరిశిలించారు. ఈ-పాస్ మెషిన్లలో నమోదు చేయబడి ఉన్న స్టాక్ లను వెరిఫై చేశారు. ఎరువుల విక్రయాలను కేవలం ఈ-పాస్ మిషన్ల ద్వారానే నిర్వహించాలని డీలర్లకు తెలియజేశారు. అదేవిధంగా రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచాలని, పంటకు అవసరమైన మోతాదులోనే యూరియా లేదా ఇతర ఎరువులు వినియోగించాలని, అవసరానికి మించి వాడితే నేల కాలుష్యం జరిగి భవిష్యత్తులో పంటల సాగుకు నేల పనికి రాకుండా తయారయ్యే అవకాశం ఉంది గనుక రైతులకు అవగాహన కల్పించి ఎరువులను విక్రయించాలని సూచించారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**లోటస్ పాండ్ పాఠశాల లో పిల్లలకు అక్షరాభ్యాసం**

జమ్మికుంట, ఫిబ్రవరి14( ప్రజా జ్యోతి): చదువులకు అధిదేవత, జ్ఞానప్రదాయిని అయిన సరస్వతి చదువుల తల్లి జన్మదినం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాలలో పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని పాఠశాల చైర్మన్, కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు అన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం చేయించడం అనేది అనాది కాలంగా ఆచారంగా వస్తూ ఉందని అన్నారు. సాధారణంగా వసంత పంచమి రోజు విద్య మొదలు పెడితే సకల విద్యలు సులభంగా సుసాధ్యం అవుతాయని నమ్మకం తో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.. ఈ కార్యక్రమానికి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఇతర గ్రామాల నుండి సుమారు 50 మంది విద్యార్థులను తల్లి దండ్రులు అక్షరాభ్యాస కార్యక్రమానికి తీసుకొని రాగ అర్చకులు తులసి రవీందర్ సరస్వతి మాత పూజను చేసి విద్యార్థులని తమ ఒడిలో కూర్చోబెట్టుకొని అక్షరాభ్యాస కార్యక్రమాన్ని పూర్తి చేశారు.. అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలకి పాఠశాల ఆధ్వర్యంలో చైర్మన్ కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు స్లేట్, స్లేట్ పెన్సిల్ అందించారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు నడిపెల్లి శ్రీనివాసరావు, పుల్లూరి దయాకర్ రావు,పుల్లూరి ఉదయ్ రావు, ఉపాధ్యాయులు జ్యోతి, తాబ్సం, కవిత, శ్రీవేణి, స్వరూప, సుజాత, ఉదయశ్రీ, రజిత, సత్యనారాయణ,రాజశేఖర్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## మంత్రి పొన్నం ప్రభాకర్ ను విమర్శించే స్థాయి కౌశిక్ రెడ్డికి లేదు

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్**

హుజురాబాద్, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) : బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను విమర్శించే స్థాయి కౌశిరెడ్డి లేదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అత్యంత కీలకంగా పనిచేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ ను తెలంగాణ ఉద్యమ ద్రోహి అయిన పాడి కౌశిక్ రెడ్డి విమర్శించడం విడ్డూరంగా ఉందని అన్నారు. మానుకోట ఉద్యమకారులపై రాలురువ్విన చరిత్ర కౌశిక్ రెడ్డి గాని ఆ విషయాన్ని గుర్తుంచుకొని ప్రవర్తించాలని ఆయన హితవు పలికారు. భార్యాబిడ్డలను అడ్డం పెట్టుకొని బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తూ గెలిచిన చరిత్ర నీది కాదా అని ఆయన ప్రశ్నించారు. పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర సాధనలో పొన్నం ప్రభాకర్ కృషి చాలా గొప్పదని అన్నారు.

# అత్యుత్తమ సేవలనందించారు





**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

పెద్దపల్లి, ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) ఫిబ్రవరి -13: జిల్లాలోని గ్రామాల సమగ్రాభివృద్ధి దిశగా గ్రామీణ శాఖలకు అధిపతులుగా సంబంధిత అధికారులు అత్యుత్తమ సేవలనందించారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కొనియాడారు. రాష్ట్రంలో నిర్వహించిన గ్రామీణ పంచాయతీ అధికారుల బదిలీ నేపథ్యంలో బదిలీపై వెళ్తున్న జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జడ్పీ సీఈఓలకు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలలో మనం 25 నుంచి 30 సంవత్సరాల పాటు ప్రజలకు సేవ చేస్తామని, చివరకు మనల్ని గుర్తు పెట్టుకునేది ప్రజలతో మనం వ్యవహరించిన తీరు, ఆపదలో వచ్చినప్పుడు వారికి కల్పించిన ధైర్యం, మనం పని చేసేటప్పుడు మన సహ అధికారులతో, సిబ్బందితో ప్రవర్తించిన తీరును చివరి వరకు జ్ఞాపకం పెట్టుకుంటారని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి బాటలో నడుపుతూ జాతీయ స్థాయిలో అనేక అవార్డులు సాధించడంలో సంబంధిత శాఖలకు నాయకత్వం వహిస్తూ జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీధర్, జడ్పీ సీఈఓ శ్రీనివాస్ ల పాత్ర ఎంతో ఉందని కొనియాడారు. అసెంబ్లీ ఎన్నికలను సమర్ధవంతంగా, పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించడంలో అధికారులు కీలకపాత్ర పోషించారని అన్నారు. ప్రజలలో సైతం మంచి పేరు సాధించడంలో అధికారులు సఫలీకృతులయ్యారని, పెద్దపల్లి జిల్లాలో గ్రామాలను అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్దడంలో కృషి చేసారని కలెక్టర్ అన్నారు. ప్రశాంత వాతావరణంలో పని రాబట్టు కోవడంలో ఒత్తిడిని తట్టుకుంటూ జెడ్పి సిఈఓ శ్రీనివాస్ మంచి పనితీరు కనబరిచారని, నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ ఎన్నికలను జెడ్పి సిఈఓ పారదర్శకంగా నిర్వహించారని అన్నారు. ఎన్నికల సమయంలో ఉన్నతాధికారులపై ఒత్తిడి రాకుండా పనిచేసినందుకు అధికారులకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. డి.ఆర్.డి. ఓ. శ్రీధర్ కు ఒక పని ఒకసారి చెపితే వెంటనే దానిని పూర్తిచేసే నైజం ఉందని, గత ఆరు నెలలుగా ఆయనతో కలిసి పనిచేయడం సంతృప్తి అందించిందని కలెక్టర్ తెలిపారు. డి.పి.ఓ. చంద్రమౌళి జిల్లాలో 263 గ్రామ పంచాయతీలను నిర్వహిస్తూ పకడ్బందీగా ఫైలింగ్ చేస్తూ ప్రతి అంశాన్ని స్పష్టంగా తెలియజేస్తూ కలెక్టర్ పనితీరును సులభతరం చేశారని, పంచాయతీ లలో వినూత్న కార్యక్రమాలు అమలు చేసేందుకు అనేక సలహాలు, సూచనలు అందించారని, పెద్దపల్లి జిల్లాలోని అధికారులు ప్రజలకు మంచి చేసే దిశగా ముందుకు సాగుతున్నారని అన్నారు. భవిష్యత్తులో సైతం వారు పని చేసే జిల్లాలో సైతం తమ ప్రతిభను చుపించి అక్కడి సవాళ్లను అధిగమిస్తు మంచి ఫలితాలు సాధించాలని, వీరు ప్రారంభించిన మంచి కార్యక్రమాలు కొనసాగిస్తూ, గ్రామాలను మరింత అభివృద్ది చేసే బాధ్యతను నూతన అధికారులు సమర్ధవంతంగా నిర్వహించాలని ఆశిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, ప్రభుత్వ విధి నిర్వహణలో బదిలీలు సహజమని, పెద్దపల్లి జిల్లాలో కలెక్టర్ ఆదేశాలతో అధికారులు చిత్తశుద్ధితో చేసిన కృషి వల్ల అన్ని కార్యక్రమాలలో పెద్దపల్లి జిల్లా రాష్ట్ర స్థాయిలో ముందంజలో ఉందని అన్నారు. భవిష్యత్తులో సైతం ముగ్గురు అధికారులు జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని, వారి కుటుంబ బాధ్యతలు తీర్చుకుంటూ ఒత్తిడి లేకుండా జీవితం సాఫీగా జరిగిపోవాలని, ఉద్యోగ విధులలో సైతం అద్భుత ప్రదర్శన కనబరిచి మంచి సేవలందించాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ★స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వ్యవస్థ సమర్థవంతంగా జరగాలంటే గ్రామీణ అభివృద్ధి అధికారి, జడ్పీ సీఈఓ, పంచాయతీ అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని, గత ఆరు నెలలుగా వీరి పనితీరు గమనించగా నిబంధనల మేరకు కట్టుదిట్టంగా విధులు నిర్వహించారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా సైతం వారికి కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిబంధన ప్రకారం నిర్వహించారని, ఇదే విధంగా భవిష్యత్తులో సైతం బదిలీపై వెళ్తున్న జిల్లాల్లో సైతం మంచి పనితీరును కనబరిచి వారి బాధ్యతలు నెరవేర్చాలని అదనపు కలెక్టర్ ఆకాంక్షించారు. బదిలీపై వెళ్తున్న జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి మాట్లాడుతూ, పెద్దపల్లిలో పనిచేయడం చాలా సంతృప్తి అందించిందని, జిల్లా ఉన్నతాధికారులంతా జిల్లా అధికారులతో స్నేహపూర్వకంగా ఆహ్లాద వాతావరణంలో పని చేయడం జరిగిందని, ప్రజల నుంచి వచ్చే సమస్యలను పరిష్కరించడం కోసం సమన్వయంతో పనిచేయడం జరిగిందని అన్నారు. మానవతా దృక్పథంతో జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తూ అధికారులను ప్రోత్సహిస్తూ మంచి ఫలితాలు రాబట్టుకుంటున్నారని, కలెక్టర్ నాయకత్వంలో పనిచేయడం చాలా సంతోషాన్ని అందించిందని, జాతీయ అవార్డులు తీసుకునే సమయంలో ఢిల్లీ విజ్ఞాన్ భవన్లో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు స్వీకరించడం చాలా సంతృప్తి నిచ్చిందని అన్నారు. బదిలీ పై వెళ్తున్న జడ్పీ సీఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ, గత 3 సంవత్సరాల కాలంగా పెద్దపల్లి జిల్లాలో పనిచేయడం సంతృప్తినిచ్చిందని , పెద్దపల్లి జిల్లాలో ప్రజా ప్రతినిధులు సైతం అధికారులకు



సంపూర్ణంగా సహకరిస్తూ అభివృద్ధి బాటలో పయనించడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. మంథని వరదల సమయంలో విధులు నిర్వహించి లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం చాలా సంతృప్తిని ఇచ్చిందని అన్నారు. బదిలీపై వెళ్తున్న జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాని వదిలి వెళ్లడం కొంత బాధగా ఉందని, జిల్లాలో ఉన్నతాధికారులు, అధికారులతో మంచి స్నేహపూర్వక వాతావరణంలో ఒత్తిడి లేకుండా పనిచేసే వాతావరణం సృష్టించారని అన్నారు.జిల్లా కలెక్టర్ ప్రణాళిక ప్రకారం ఎన్నికలు పారదర్శకంగా ఒత్తిడి లేకుండా నిర్వహించడం జరిగిందని తెలిపారు. అంతకుముందు బదిలీపై వెళ్తున్న అధికారులతో తమకు ఉన్న అనుభవాలను తెలియజేస్తూ జిల్లా అధికారులు వారి అభిప్రాయాలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ బదిలీపై వెళ్తున్న జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి సునీతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి సి.హెచ్. మధు మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



### గోపా ఆధ్వర్యంలో యువతి చదువుకు
## ఆర్థిక సహాయం అందజేత

రుద్రంగి ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన పల్లి మనీషా అనే నిరుపేద యువతి రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతుంది.. యువతి కుటుంబ పరిస్థితులు,ఆర్థిక స్థితిగతులు తెలుసుకున్న గోపా(గౌడ్స్ అఫీషియల్స్& ప్రొఫెషనల్) సభ్యుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ గౌడ్ ముందుకు వచ్చి యువతి చదువు నిమిత్తం 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం రోజున రుద్రంగి మండల కేంద్రంలో కుటుంబ సభ్యులకు అందజేశారు.. వారు మాట్లాడుతూ ఆర్థికంగా లేని గౌడ కులస్తులకు అండగా గోపా కమిటీ పని చేస్తుందని అన్నారు. మనీషా తండ్రి మరణించడంతో వారి కుటుంబ పరిస్థితి దయనీయంగా మారిందని తెలుసుకొని మనీషా చదువు కోసం సహాయం చేయడం జరిగిందని అన్నారు.చదువుకోవలని ఉండి ఆర్థికంగా లేని గౌడ యువతి యువకులకు గోపా కమిటీ అండగా ఉండి సహాయం చేస్తుందని అన్నారు.గౌడ్ ల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మర్రిపెల్లి చక్రవర్తి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి విక్కుర్తి లక్షి నారాయణ గౌడ్,అంజయ్య వేములవాడ గోపా అధ్యక్షుడు సంపత్ గౌడ్,రాంగోపాల్,మర్రిపెల్లి అంతయ్య, రుద్రంగి మండల ఆడహక్ కమిటీ సభ్యులు మర్రిపెల్లి ప్రశాంత్, శ్రీవర్షగౌడ్, గంధం మనోజ్,రుద్రంగి గౌడ సంఘం అధ్యక్షులు పల్లి గంగాధర్,అంజయ్య,భూమయ్య,నరవేణి సత్తయ్య,మోతె నర్సయ్య,బండపల్లి చిన్ననర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# వీగిపోయిన జగిత్యాల మున్సిపల్ అవిశ్వాస తీర్మానం

**హాజరుకానీ కౌన్సిలర్లు**
**సమయాన్ని వృధా చేస్తున్నారని మండిపడ్డ**
**కౌన్సిలర్ జయశ్రీ**





జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి): జగిత్యాల మున్సిపల్లో గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్ వర్గపోరుతో విభేదాలు పొటేత్తడంతో మున్సిపల్ ఇంచార్జి చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని గత నెలలో కొంత మంది కౌన్సిలర్లు కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఫిబ్రవరి 14 తారికున 11 గంటలకు అవిశ్వాస తీర్మానానికి నోటీస్ జారి చేయడం జరిగింది. అయితే అవిశ్వాసం నెగ్గాలంటే 2/3 ప్రకారం 31 మంది కౌన్సిలర్లు హాజరై ఓటింగులో హాజరు కావాలే. కానీ 10 మంది మాత్రమే హాజరు కావడంతో అవిశ్వాసం వీగిపోయిందని ప్రిసైడింగ్ అఫిసర్ ఆర్డీవో తెలిపారు. అనంతరం 35 వార్డుకు చెందిన కౌన్సిలర్ అనుమండ్ల జయశ్రీ మాట్లాడుతూ ఎవరైతే అవిశ్వాసం పెట్టాలని సంతకాల సేకరణతో కౌన్సిలర్లు వినతిపత్రం ఇచ్చారో వారు జగిత్యాల పట్టణ ప్రజలకు సమాధానం చెప్పాలని తోటి సహచర కౌన్సిలర్ల మరియు అధికారుల సమయాన్ని వృధా చేస్తూ రాజ్యాంగాన్ని అవహేలన చేస్తూ బీఆర్ఎస్ కౌన్సిలర్లు వారి స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు ఇష్టం వచ్చినట్టు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. జగిత్యాల ఎమ్మెల్యే బీసీ మహిళలకు అవకాశం ఇవ్వకుండా ఉన్నత వర్గానికి చెందిన ఒక పురుషునికి ప్రాధాన్యత ఇస్తూ కుర్చీలో కూర్చోబెడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 18 సవరణ చేస్తూ జీవో నెంబర్ 7 ప్రకారం ఎలక్షన్ కమిషన్ ద్వారా నోటీస్ జారీ చేసిన తర్వాత ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చైర్మన్ ఎన్నిక నిర్వహించవచ్చని గవర్నమెంట్ ఆర్డర్ లో ఉందని జయశ్రీ సూచించారు.

# నారాయణపూర్ సమ్మక్క సారలమ్మ జాతర ప్రచార రథం ప్రారంభం

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా**
**జాతరలో ఏర్పాట్లు**
**కమిటీ చైర్మన్ మూల హరీష్ గౌడ్**



సుల్తానాబాద్ ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి) నారాయణపూర్ సమ్మక్క సారలమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జాతర కమిటీ చైర్మన్ యువ నేత మూల హరీష్ గౌడ్ తెలిపారు బుధవారం ప్రచార వాహనాన్ని ప్రారంభించారు సమ్మక్క సార్లమ్మ జాతర స్థలాన్ని చదును చేయించి గద్దెలకు సుందరంగా తీర్చిదిద్దారు అంతేకాకుండా జాతరకు వచ్చే ప్రజల సౌకర్యార్థం మంచినీటి సౌకర్యంతో పాటు మరుగుదొడ్లు ఏర్పాటు చేసినట్లు హరీష్ గౌడ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ మూల హరీష్ గౌడ్ మాట్లాడుతూ నారాయణపూర్ సమ్మక్క సారలమ్మ జాతరకు దాదాపు లక్ష మంది ప్రజలు భక్తులు హాజరవుతారని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను చేసినట్లు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మూల హరీష్ గౌడ్ సూచించారు సమ్మక్క సారలమ్మ దర్శనం కోసం వచ్చే భక్తుల కు రోడ్డు సౌకర్యం కల్పించి వాహనాలకు ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు కనువిని ఎరుగని రీతిలో నారాయణపూర్ సమ్మక్క సారలమ్మ జాతరను ఘనంగా నిర్వహిస్తామని ప్రజా ప్రతినిధుల అధికారుల కమిటీ సభ్యుల సహాయ సహకారాలతో సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహిస్తామని మూల హరీష్ గౌడ్ పేర్కొన్నారు.

## మార్చ్ 31 వరకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్
# దరఖాస్తు గడువు పొడిగింపు

జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. నాగైలేశ్వర్

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఫిబ్రవరి –14: 2023–24 విద్యా సంవత్సరంలో పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ ల దరఖాస్తు గడువు మార్చ్ 31 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. నాగైలేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న అర్హులైన ఎస్సి, ఎస్టీ ,బీసీ, ఈబీసీ, మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలల్లోనీ విద్యార్థిని, విద్యార్థులు అందరూ వారి అర్హతలను బట్టి ఉపకార వేతనాలను https://telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని, విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా ఆయా కళాశాల ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. నాగైలేశ్వర్ ఆ ప్రకటనలో కోరారు.

## సరస్వతి దేవి ఆరాధన వల్ల సద్బుద్ధిని పొందుతారు

**భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నాగరాజు.**



సుల్తానాబాద్ ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి) సరస్వతి దేవి ఆరాధన వల్ల పిల్లలు సద్బుద్ధిని పొందుతారని అమ్మ దగ్గర అక్షరాభ్యాసం చేయిస్తే పిల్లలు జ్ఞాన రాశులవుతారని భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కినపల్లి నాగ రాజు అన్నారు. బుధవారం సుల్తానాపూర్ ప్రభుత్వ పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు చేసి అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భరోసా సంస్థ సభ్యులు శివజ్యోతి, మంజుల, శ్రీనివాస్ గ్రామస్తులు దేవర్నేని శోభారాణి పంగ భాస్కర్, పాత తిరుపతయ్య సులోచన సృజన పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం సిపిగా బాధ్యతలు స్వీకరణ

**ఎం. శ్రీనివాసులు ఐపిఎస్.**





పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 14: రామ గుండ ం పోలీస్ కమిషనర్ గా ఎం. శ్రీనివా సులు ఐపీఎస్., ( డిఐ జి) బుధవారం నాడు పదవీ బాధ్యతలు స్వీక రించారు. ముందుగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ సుదీర్ కేకన్ ఐపిఎస్.,గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాస్, మంచిర్యాల ఏసీపీ తిరుపతి రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి నర్సింహులు, ఏసీపీ వెంకటేశ్వర్లు సిఐలు, ఎస్ఐలు మర్యాద పూర్వకంగా సీపీ ని కలసి మొక్కలను అందజేశారు. అనంతరం మంచిర్యాల డీసీపీ, ఏసీపీ లతో సమీక్ష నిర్వహించి రామగుండం పోలీస్ కమిషనరేట్ భౌగోళిక పరిస్థితులు ఏ తరహా నేరాలు ఎక్కువగా నమోదవుతున్నాయి తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు.

# అలరించిన శతగలార్చన

**130 మంది గాయకులచే**
**అన్నమయ్య కీర్తనల గానం**
**అన్నమయ్య కీర్తనలతో**
**మారుమ్రోగిన వెంకటేశ్వర మందిర ప్రాంగణం**
**భారతీయ సంగీతంలో**
**కర్ణాటక సంగీతం ఒక శైలి**
**-కోరుట్లలో వాంగ్మయి శిక్షణాలయం అధ్వర్యంలో**
**అపురూప వేడుక**





కోరుట్ల ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి: భారతీయ శాస్త్రీయ సంగీతంలో కర్ణాటక సంగీతం ఒక శైలి అని కర్ణాటక నిజామాబాద్ ప్రభుత్వ సంగీత పాఠశాల అధ్యాపకురాలు స్వప్నరాణి అన్నారు. సామవేదం నుంచి ఉద్భవించింది కర్ణాటక సంగీతం. దక్షిణ భారత దేశంలోని అనేక రాష్ట్రాల్లో కర్ణాటక సంగీతం బహుళ ప్రచారంలో ఉండడంతో పాటు అనేక మంది సుప్రసిద్ధ పండితులు ఉన్నారని అన్నారు. శాస్త్రీయ సంగీతం పట్ల అభిరుచి రోజురోజుకు పెరుగుతుందని వివరించారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి మందిరంలో శ్రీ వాంగ్మయి సంగీత శిక్షణాలాయం అధ్వర్యంలో శతగలార్చన సమ్మోహన భరితంగా జరిగింది. ఒకవంద ముప్పయి మంది గాయకులు ఏక కాలంలో అన్నమయ్య కీర్తనలను శ్రుతి బద్దంగా ఆలపించారు. ఈ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా హాజరైన కర్ణాటక సంగీత అధ్యాపకురాలు స్వప్నరాణి మాట్లాడారు. అంతకు ముందు ఉదయం స్థానిక వేణుగోపాల స్వామి ఆలయం నుంచి నగరసంకీర్తనతో గాయకులు వెంకటేశ్వరస్వామి మందిరానికి చేరుకున్నారు. తొలుత కాసేపు త్యాగరాజ స్వామి, అన్నమయ్య కీర్తనలను స్వప్నరాణి ఆలపించారు. తర్వాత వాంగ్మయి శిక్షణాలయ నిర్వాహకురాలు స్వాతి అన్నమయ్య కీర్తన ఆలపించారు. అనంతరం 130 మంది గాయకులు అయిదు అన్నమయ్య కీర్తనలు ఆలపించారు. మొదట కొండలలో నెలకొన్న కోనేటిరాయడు వాడు... నారాయణతే నమో నమో.... వేదం బెవ్వని వేదేకేడిది... తందనాన భళా తందనాన... కీర్తనలు వరుసక్రమంలో ఆలపించారు. చివరగా అదివో అల్లదివో ... శ్రీహరివాసము అనే కీర్తనలతో ముగించారు. చిన్నారులు కీర్తనల ఆలాపనతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. ప్రేక్షకులు, శ్రోతలు కీర్తనలు విని మైమరిచి పోయారు. ఎంతో చక్కగా శ్రుతిలో కీర్తనలు ఆలపించి ఆహుతులను ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి విచ్చేసిన పట్టణ ప్రముఖులు చిన్నారుల కీర్తనల ఆలాపనతో పరవశించారు. ఒకే రకమైన సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబైన గాయకులు భారతీయ వైభవాన్ని కళ్లకు కట్టినట్లు చూపించారు. శతగలార్చనలో పాల్గొన్న గాయకులకు ప్రశంస పత్రాలను అందజేశారు. హైదరాబాద్ కు చెందిన ప్రముఖ తబలా, మృదంగం, వాయిలిన్ వాయిద్య విద్వాంసులు శంకర్ సింగ్ చౌహాన్, వీరస్వామి, విశ్వనాథ శాస్త్రిలు వ్యాయిద్య సహకారం అందించారు. శాస్త్రీయ సంగీతంతో పిల్లల్లో సంస్కారం అలవడుతుందని కోరుట్ల మున్సిపల్ ఛైర్పర్సన్ అన్నారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే సంగీతం లాంటి ఫైన్ ఆర్ట్స్ కళలను నేర్పాలని సూచించారు. ప్రతి ఏడాది ఇలాంటి శత గలార్చన కార్యక్రమాలను నిర్వహించాలని వాంగ్మయి శిక్షణాలయ నిర్వాహకురాలు గిన్నెల స్వాతిని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చేర్మెన్ అన్నం లావణ్య అనిల్, కొత్త సురేష్ తునికి భాస్కర్, ఇందూరి సత్యం, బలే నర్సయ్య, మరియు సంగీత అభిమానులు పాల్గొన్నారు.

# కరాటే ఖాళీ చేతులతో స్వీయ రక్షణ చేసుకోవడం

**సెయింట్ మేరీస్ హెచ్ఎం ఫాదర్ జోసెఫ్ అశోక్**



సుల్తానాబాద్ ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి) కరాటే అంటే ఎటువంటి ఆయుధం లేకుండా మనల్ని మనం ఖాళీ చేతులతో రక్షించుకోవడమని సుల్తానాబాద్ సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం కరెస్పాండెంట్ హెచ్ఎం ఫాదర్ తుమ్మ జోసెఫ్ అశోక్ పేర్కొన్నారు. ఈ నెల 11న కరీంనగర్ లో జరిగిన ఒకినోవా ఇన్స్టిట్యూషన్ వారి ఆధ్వర్యంలో తెలంగా ఇంటర్ స్టేట్ కరాటే 2024 చాంపియన్ షిప్ పోటీల్లో విజేతలుగా నిలిచి, పలు పథకాలు,ప్రశంసా పత్రాలు సాధించి తిరిగి వచ్చిన పలువురు విద్యార్థులకు ఘనస్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు ఒక్క విద్యలోనే కాకుండా ఆటలు,పాటలతోపాటు ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో తమను తాము రక్షించుకొనేలా ప్రావీణ్యం పొంది ఉండాలన్న సదుద్దేశంతో పాఠశాల ఆవరణలో కరాటే కోర్స్ ప్రారంభించామని అన్నారు. కరాటే కొరకు రోజువారీ పాఠశాల సమయంలో కొంత సమయం కేటాయించి నిష్ణాతులైన కరాటే కోచ్ లతో ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. అలా శిక్షణ తీసుకున్న వారిలో కొంతమందిని ఇంటర్ స్టేట్ లెవెల్ లో జరిగిన పోటీలకు పంపగా అందులో 7ఎ వ తరగతికి చెందిన శశి కావ్య – బ్రాంజ్, 8వ తరగతి ప్రవస్తి – బ్లాక్, 3–బి వ తరగతి వర్షిణి – బ్రాంజ్, 3 ఎ వ తరగతి మెర్సీ – బ్రాంజ్, 7 ఎ వ తరగతి మనీషా – బ్రాంజ్, 4 ఎ వ తరగతి కే అక్షర – బ్లాక్, 5 ఎ వ తరగతి వి అకీరానందన్ – సిల్వర్ మెడల్లు సాధించి ముందువరుసలో నిలిచారనీ వెల్లడించారు. వీరిని ఫాదర్ అశోక్ తోపాటు అధ్యాపక బృందం, పాఠశాల సిబ్బంది ప్రశంసించి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరందరూ మున్ముందు జరుగబోయే స్టేట్ లెవెల్ క్రీడలకు అర్హత సాధించారని, వీరికి బెస్ట్ ఆఫ్ లక్ చెప్పి ప్రోత్సహించారు.

# ఉచిత కుట్టు మిషన్ పథకం

**ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన**




మంథని, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) మీకు "ఉచిత కుట్టు మిషన్ పథకం" గురించి తెలుసా? ఈ పథకాన్ని ప్రధానమంత్రి విశ్వకర్మ యువజన లో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా కుట్టుమిషన్ ఎలా పొందాలో ఇప్పుడు తెలుసుకుందాం. ఈ స్కీమ్ ద్వారా కుట్టు మిషన్ కొనేందుకు కేంద్రం రూ.15,000 ఇస్తుంది. ఈ డబ్బును నేరుగా మీ బ్యాంక్ అకౌంట్లో జమ చేస్తుంది. ఆ డబ్బుతో మీరు కుట్టు మిషన్ కొనాలి. దీనికితోడు కేంద్రం అదనంగా రూ.20 వేల వరకు రుణం కూడా ఇస్తుంది. ఈ డబ్బుతో కుట్టు మిషన్ షాపును పెట్టుకోవచ్చు. మహిళలే కాదు పురుషులు కూడా ఈ పథకం(ఫ్రీ సేవింగ్ మిషన్) కోసం అప్లై చేసుకోవచ్చు.

**దరఖాస్తు చేసుకునే విధానం**

దరఖాస్తుదారు వయస్సు 18 ఏళ్లు పైబడి ఉండాలి. ఉచిత కుట్టు యంత్రం పథకం దరఖాస్తుదారు అన్ని ముఖ్యమైన పత్రాలనూ కలిగి ఉండటం అవసరం. ఈ పథకం కోసం అప్లై చేసుకునేవారు ఆధార్ కార్డు, చిరునామా రుజువు, గుర్తింపు కార్డు, కుల ధృవీకరణ పత్రం, పాస్ పోర్టు సైజు ఫొటో, మొబైల్ నంబర్, బ్యాంకు పాస్ బుక్ కలిగి ఉండాలి. దీన్ని అప్లై చేయడానికి తొలుత అధికారిక వెబ్సైట్ https://pmvishwakarma.gov.in లోకి లాగిన్ కావాలి. వివరాలన్నీ నమోదు చేసి రిజిస్టర్ చేసుకోవాలి. ఆన్లైన్లో కుదరదు అనుకుంటే దగ్గర్లోని సి ఎస్ సి కేంద్రానికి వెళ్లి అప్లై చేయొచ్చు. అప్లై చేయడానికి అవసరమైన పత్రాలన్నీ మీ దగ్గర ఉంచుకోవాలి. దరఖాస్తు చేశాక.. మీకు ఒక రసీదు వస్తుంది. ఆ రసీదును మీ దగ్గర ఉంచుకోవాలి. ఏప్రిల్లో మీరు కుట్టు మిషన్ పొందేందుకు డబ్బు వస్తుంది. తద్వారా మీరు కుట్టు మిషన్ కొనుక్కోవచ్చు.

## మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్ బాధ్యతలు స్వీకరణ

సుల్తానాబాద్ ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి) మున్సిపల్ కమిషనర్గా వేణుమాధవ్ బాధ్యతలు స్వీకరించారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించిన వేణుమాధవ్ సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు అనంతరం పలువురు కమిషనర్ కు పూల గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# గునీటి ఎద్దడి లేకుండా.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్**



జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి) : వచ్చే వేసవికాలం గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా అధికారులు ప్రజలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అభివృద్ధి కలెక్టర్ దివాకర్ అన్నారు బుధవారం ఐడి ఓసి సమావేశ మందిరంలో మండల పంచాయతీ అధికారులు, ఏ.ఈ.లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న ఎండాకాలంలో గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని అన్నారు. పైప్ లైన్ లీకేజీ లు, మరమ్మ త్తులు, అవసరమైన ఏర్పాట్లు నిర్వహించాలని తెలిపారు. అవ సరమైన ప్రతిపాదనలు వచ్చే బుధవారం లోగా ఫోటోలు, సంబంధిత పంచాయతీ కార్యదర్శుల సంతకాలతో ప్రతిపాద నలు సమర్పించాలని అన్నారు. నీటి సమస్య త్రాగునీటి సమస్యలు నివారించెందుకు అవసరమైతే హైరింగ్ చేయాలని సూచించారు. ఈ నెల 25 లోగా వంద శాతం పన్ను వసూళ్లు చేపట్టాలని అన్నారు. గ్రామాల్లోని నర్సరీల్లో లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ గౌతమ్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సంపత్ రావు, మిషన్ భగీరథ ఈ ఈ శేఖర్, డిప్యూటీ సీఈఓ రఘువరన్, పంచాయతీ రాజ్ ఈఈ రహమాన్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, ఎంపీడీఓ లు, ఎంపిఓ లు, ఏఈ లు, తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డ వ్యవహారం లో సీఎం రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న తీరును స్వాగతిస్తున్నాం

**మెట్ పల్లి కాంగ్రెస్ నాయకులు**

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 14 ( ప్రజాజ్యోతి) : మేడిగడ్డ వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న తీరును మెట్ పల్లి కాంగ్రెస్ నాయకులు మార్గం గంగాధర్, మర్రి సహదేవ్, పిప్పరి రాజేష్, చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ లు స్వాగతిస్తున్నామ న్నారు.బుధవారం వారు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో చోటుచేసుకున్న అక్రమాలు, అవినీతిని వెలికి తీయడానికి సాక్షాత్తూ సీఎం రేవంత్ రెడ్డి ముందుక రావడం, మేడిగడ్డ బ్యారేజీని పలువురు ఎమ్మెల్యేలతో కలిసి పరిశీలిం చడాన్ని స్వాగతిస్తున్నామని వారు పేర్కొన్నారు..గతంలో ఏ సీఎం కూడా చేయని విధంగా అక్రమాలు, అవినీతిపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించడం, బ్యారేజీని సందర్శించడం చారిత్రాత్మకంగా భావిస్తున్నామన్నారు.. ఇటువంటి సంఘ టనల వల్ల అక్రమార్కుల్లో మార్పు వస్తుందని బావిస్తున్నామని వారి మనోగతాన్ని వ్యక్తం చేశారు. మునుముందు సైతం అక్రమాలు, అవి నీతి జరగకుండా ఉండడానికి దోహదపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్గం గంగాధర్ మర్రి సహదేవ్, పిప్పరి రాజేష్, చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి పట్టణ కమిషనర్‌గా

# బాధ్యతలు చేపట్టిన టి. మోహన్



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 14 ( ప్రజాజ్యోతి) : మెట్ పల్లి పట్టణ మున్సిపల్ కమి షనర్ గా టి. మోహన్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం లో మున్సిపల్ మేనేజర్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, ఆర్ఐ, మున్సిపల్ సిబ్బంది తదితరులు నూతనంగా బాధ్యతలను చేపట్టిన కమిషనర్ మోహన్ కు పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# అతి వేగం అజాగ్రత్త వల్లే ఎక్కువ ప్రమాదాలు

**రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు భాగస్వామ్యం కావాలి**
**జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి): ట్రాఫిక్ నియమాలు పాటించి వాహనాల వేగాన్నీ నియంత్రించి నప్పుడే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. రోడ్డు భద్రత వారోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఓల్డ్ బస్టాండ్ లో హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీని జిల్లా ఎస్పీ ప్రారంభించారు. గత నెల రోజులుగా జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో హెల్మెట్ ఆవశ్యకత సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం డ్రంక్ అండ్ డ్రైవ్ ఓవర్ స్పీడింగ్ డేంజరస్ డ్రైవింగ్ గూడ్స్ వెహికల్ క్యారింగ్ ప్యాసింజర్ సిగ్నల్ జంపింగ్ చేయడం లెఫ్ట్ సైడ్ నుంచి ఓవర్ టేక్ చేయడం వీటి పైన 110 కు పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. బారి వాహనలైన లారీ ట్రాక్టర్ టిప్పర్ వంటి వాహనా లకు వెనుక వైపున రేడియం స్టిక్కర్ అంటించడం జరి



గిందని ట్రాఫిక్ నియమాలపై 1000 పైగ విద్యార్థులకు అవగాహన నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా స్థాయిలో ఒక ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో డిస్టిక్ రోడ్ సేఫ్టీ బ్యూరోను ప్రారంభించి ఇతర శాఖల అధికారు లను సమన్వయం చేసుకుంట రోడ్డు ప్రమాదాల నివార ణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లా పోలీస్ శాఖ తీసుకుంటున్నా చర్యల వల్ల 2022 సంవత్సరంతో పోలిస్తే 2023 సంవత్సరంలో 25 రోడ్డు ఆక్సిడెంట్ మరణాల సంఖ్య మరియు 43 గాయపడిన వారి సంఖ్య తగ్గాయని అన్నారు. రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నివారించాల్సిన అవసరం ఉందని అందులో భాగంగా పోలీస్ కళా బృందం ద్వారా జాతీయ రహదా రిపై ఉన్న అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. హైవేలపై ఉన్న పెట్రోల్ బంక్ వారికి ధాబాలో పనిచేసే వారికి యూత్ విలేజెస్ కు ఫస్ట్ ఎయిడ్ మరియు సిపిఆర్ పై అవగాహన కల్పిస్తునామని అన్నారు. జిల్లాలో ఉన్న 44 బ్లాక్ స్పాట్స్ ప్రమాదాలు అధికముగా జరుగు ప్రదేశాలను పంచాయతీ రాజ్ మరియు ఆర్&బి ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రమాదాల నివరణపై దృష్టి సారిస్తునా మని అన్నారు. ఈ సందర్భంగా వాహనదారులకు హెల్మెట్ లను అందజేసి ట్రాఫిక్ నియమాలకు సంబం ధించిన పోస్టర్ ను కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకరరావు, డిఎస్పీ రఘుచందర్, టౌన్ ఇన్స్పెక్టర్ నటేష్, ఇన్స్పెక్టర్ రఫీఖాన్, ట్రాఫిక్ ఎస్ఐ రామచంద్రం, శ్యామ్ ఓజా, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# గృహ జ్యోతి అర్హుల దరఖాస్తుల పరిశీలన

**మంథని డివిజన్ వ్యాప్తంగా 1, 07, 110 మంది 200 యూనిట్లలోపు వినియోగదారులు**

మంథని, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం ఆరు గారంటీల్లో ఒకటైన గృహజ్యోతి పథకం అమలుకు చర్యలు వేగవంతం చేసింది. గృహ వినియోగదారులకు నెలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. దీనికి అనుగుణంగా ఖచ్చితమైన అర్హుల లెక్క తేల్చే పనిలో పడ్డది. మంథని డివిజన్ వ్యాప్తంగా 1,07,110 మంది 200 యూనిట్ వరకు విద్యుత్తు ఉపయోగిస్తున్నట్లు విద్యుత్ శాఖ గణాంకాలు తెలుపుతున్నాయి. అలాగే 200 యూనిట్ల పైబడి వాడేవారు 20073 మంది ఉన్నారని తెలుస్తోంది. విద్యుత్ శాఖ .నెలకు 2 యూనిట్లలో విద్యుత్తు వాడుతున్న నివాసాలు మొత్తం విద్యుత్ సర్వీసులు లెక్కలతో పాటు 200 యూనిట్ల




లోపు విద్యుత్ వినియోగించే గృహాల లెక్కలు సైతం తీశారు. గ్రామాలు పట్టణాల్లో లైన్మెన్లు, ఏజెన్సీ బిల్డింగ్ సిబ్బంది బృందాలుగా ఏర్పడి బిల్డింగ్ ఐ ఆర్ మిషన్లతో ఇంటింటికి వెళ్లి విద్యుత్తు మీటర్ ఎవరి పేరిట ఉందో తెలుసుకొని వివరాలను ఐ ఆర్ మిషన్లో అప్లోడ్ చేస్తున్నారు. ఆధార్ కార్డు, పాత రేషన్ కార్డు వివరాలు నమోదు చేస్తున్నారు. రేషన్ కార్డు లేకపోతే ఆ కాలం ను వదిలేస్తున్నారు.మీటర్లు ఉన్నవారి వివరాలను కూడా సేకరిస్తున్నారు. ఈనెల 15లోగా అందరి వివరాలు పూర్తి చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. పనిలో పనిగా వివరాలు సేకరిస్తున్నారు. గ్యారంటీ పథకాల్లో భాగంగా ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షల పెంపు వంటి పథకాలను అమలు చేసింది. వీటితోపాటు ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల్లో సైతం 200 యూనిట్ల విద్యుత్తు వినియోగానికి సంబంధించిన అంశం పొందు పరిచి వివరాలు సేకరించడంతో ఈ పథకాన్ని సైతం త్వరలో ప్రభుత్వ అమలు చేస్తుందని వినియోగదారులు భావిస్తున్నారు. మరోవైపు ఈ పథకం అమలుకు సంబంధించి మార్గదర్శకాలు ఇంకా ఖరారు కాలేదు. వాటి జారీ అనంతరమే ఉచిత విద్యుత్తు ఎవరికి వర్తిస్తుం దనేది తేలుతుంది. అప్పటివరకు వేచి చూడాల్సిందేనని అధికారులు పేర్కొంటున్నారు.

# హత్య కేసులో నిందితుడి అరెస్ట్

**కత్తి స్వాధీనం, రిమాండ్ తరలింపు**
**వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి**

వేములవాడ, ఫిబ్రవరి 14, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలో ఎమ్మెల్యే గెస్ట్ హౌజ్ పక్కన గల ఖాళీ స్థలంలో గత రెండు రోజుల క్రితం జరిగిన కురుకుంట్ల శ్రీధర్ (24) హత్య కేసులో నిందితుడు కోరుకుంట్ల బాబును అరెస్ట్ చేసి, రిమాండ్ చేసినట్లు వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి తెలిపారు. బుధవారం డీఎస్పీ నాగేంద్ర చారి, సీఐ కరుణాకర్ లు ప్రెస్ మీట్ నిర్వహించి, నిందితుడిని మీడియా ముందు ప్రవేశపె ట్టారు. ఈ సందర్భంగా డీఎస్పీ నాగేంద్ర చారి మాట్లాడుతూ వేములవాడ పట్టణానికి చెందిన కోరుకుంట్ల శ్రీధర్, కోరుకుంట్ల బాబులు ఓల్డ్ అర్బన్ కాలనీలో నివాసముంటున్నారని, గత 3 ఏళ్లగా మంచి స్నేహితులుగా ఉండేవారన్నారు. చిన్న గొడవల కారణంగా గతంలో కోరుకుంట్ల బాబు యొక్క అప్పాచి బండిని శ్రీధర్ పెట్రోల్ పోసి తగలపెట్టాడన్నారు. కాగా అప్పాచి బండి తగలబెట్టిన విషయంలో శ్రీధర్ బాబుకి లక్ష రూపాయలు ఇవ్వడానికి ఒప్పుకొని, కేవలం రూ.50,000 మాత్రమే ఇచ్చి, మిగతా డబ్బులు





ఇవ్వకుండా కాలయాపన చేశాడని, ఈ క్రమంలో కోరుకుంట్ల బాబుని శ్రీధర్ తన స్నేహితుల ముందు చులకనభావంతో మాట్లాడేవాడన్నారు. ఇట్టి విషయంలో కోరుకుంట్ల బాబు తన స్నేహితుడు శ్రీధర్ పై కక్ష పెంచుకొని, తరుచు గొడవపడు తుండేవాడన్నారు. ఈ క్రమంలో కోరుకుంట్ల బాబు బొంబాయి వెళ్ళి, తిరిగి 10 రోజుల క్రితం వేములవాడకు రాగా, కోరుకుంట్ల బాబును చూసిన శ్రీధర్, కోరుకుంట్ల బాబుని కించపరిచే మాటలతో హేళన చేశాడన్నారు. దీంతో కోరుకుంట్ల బాబు మరింత విసి గిపోయి, శ్రీధర్ ని చంపాలని నిశ్చ యించుకున్నాడన్నారు. ఫిబ్రవరి 11వ తేదీ ఆదివారం కోరుకుంట్ల బాబు శ్రీధర్ ఇంటికి వెళ్ళి, శ్రీధర్ యొక్క హెచ్ఎఫ్ డీలక్స్ బైక్ టి.ఎస్. టీఎస్.23ఏ 3546పై ఇంటి నుండి తీసుకువెళ్లి 2వ బైపాస్ పక్కనగల ఎమ్మెల్యే గెస్ట్ హౌస్ పక్కన గల కాళీ స్థలంలో రాత్రి 11 సమయంలో శ్రీధర్ కి బాగా మద్యం తాగించి, తన వెంట తెచ్చుకున్న కత్తితో బాబు శ్రీధర్ గొంతును కోసి హత్య చేశాడని తెలిపారు. అనంతరం శ్రీధర్ బండిని ఎత్తుకుపోయి, తప్పించుకు తిరుగు తున్న క్రమంలో కోరుకుంట్ల బాబును శివపార్వతుల కాలని పక్కన గల నిర్మాణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద పట్టుకొని, రిమాండ్ కు తర లిస్తున్నట్టు వెల్లడించారు.



## గోధూరు గ్రామంలో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన కాంగ్రెస్ నాయకులు

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 14 ( ప్రజాజ్యోతి) : ఇబ్రహీం పట్నం మండలంలోని గోదురు గ్రామంలో బుధవారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో 7 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావుల ఆదేశానుసారం గోధూరు గ్రామంలోని మల్లన్న స్వామి దేవాలయ ప్రాంగణంలో అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ మల్లేష్, కార్యదర్శి రాజన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి చైతన్య, మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు దుదిగాం గంగాధర్, విడిసి అధ్యక్షుడు లక్ష్మణ్, కమలాకర్ రెడ్డి, ఒద్దం రాజారెడ్డి, బండి రాజేష్, లక్పతి రెడ్డి, బండి విజయ్, సిద్దార్థ, శ్రీనివాస్ గౌడ్, మురళి, రాజు, శ్రీకర్, జయకర్ రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల ఎంపిటిసిలు,యాదవ సంఘం అధ్యక్షుడు, సంఘ సభ్యుల తో పాటు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## వాణీనికేతన్ హైస్కూల్ లో ఘనంగా వసంతపంచమి వేడుకలు



ఇల్లంతకుంట ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) మండలకేంద్రంలోని వాణీనికేతన్ హైస్కూల్ వసంతపంచమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో సరస్వతి విగ్రహానికి పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి, ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు వసంత రుతువుకు స్వాగతం పలికే పండుగగా వసంతపంచమిని జరుపుకోవడం జరుగుతుందని, దీనినే చదువుల తల్లి సరస్వతిదేవి జన్మదినంగా భావిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మల్లేశం, రాజు, రమేష్, సంతోష్, రాజు, సుమంగళి, రేఖ, లావణ్య, సునంద, కళ్యాణి, మహాలక్ష్మి, రేవతి, మౌణిక, స్వాతి. శోభ, మౌణిక, షమీమలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## బండి యాత్రలో భాగంగా ఒడ్డెర సంఘానికి హామీ



గంభీరావుపేట ఫిబ్రవరి 14 ( ప్రజా జ్యోతి): కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ చేపట్టిన ప్రజాహిత యాత్రలో భాగంగా గంభీరావుపేట మండలానికి చేరుకునీ మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం లింగన్నపేట చేరుకున్నారు వడ్డెర సంఘం వారు ప్రహరీ గోడ నిర్మాణం కోసం అడుగగా సానుకూలంగా స్పందించి తప్పకుండా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం అధ్యక్షులు బోదాసు స్వామి సంఘ సభ్యులు ప్రకాష్ వెంకటేష్ విష్ణు లక్ష్మీ నరసింహులు బిక్షపతి కనుక రాజ్ నర్సింలు కుమార్ రజినీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అతి వేగం అజాగ్రత్తగా వాహనాలు నడుపడంతోనే ప్రమాదాలు

**రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలందరు భాగస్వామ్యం కావాలి.**
**గత సంవత్సరం తో పోలిస్తే తగ్గిన రోడ్డు ప్రమాదాలు**
**జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

జగిత్యాల క్రైమ్ ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) : ట్రాఫిక్ నియమాలు పాటించి వాహనాల వేగాని నియంత్రించి నప్పుడే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని, రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఓల్డ్ బస్టాండ్ లో హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీని జిల్లా ఎస్పీ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గత నెల రోజులుగా జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లో పరిదీ లో హెల్మెట్ ఆవశ్యకత, సీట్ బెల్ట్ ధరించడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం,డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడింగ్, డేంజరస్ డ్రైవింగ్, గూడ్స్ వెహికల్ క్యారింగ్ ప్యాసింజర్, సిగ్నల్ జంపింగ్ చేయడం, లెఫ్ట్ సైడ్ నుంచి ఓవర్ టేక్ చేయడం వీటి పైన 110 కు పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. బారి వాహనలైన లారీ, ట్రాక్టర్, టిప్పర్ వంటి వాహనాలకు వెనుక వైపున రేడియం స్టిక్కర్ అంటించండం జరిగిందని, ట్రాఫిక్ నియమాలపై 1000 పైగ విద్యార్తులకు అవగాహన నిర్వహిచండం జరిగిందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందని పోలీస్ శాఖ ఎన్ని చర్యలు చేపట్టిన ప్రజలు కుడా భాగస్వామ్యం అయితేనే ప్రమాదాలను పూర్తిగా నివారించగలమని అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా స్థాయిలో ఒక ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో డిస్టిక్ రోడ్ సేఫ్టీ బ్యూరో ని ప్రారంభించి ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. తరుచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను ఈ విభాగం పరిశీలించి రోడ్డు ప్రమాదాలకు గల కారణాలు, నివారణకు తీసుకోవాల్సిన చర్యలుపై ఈ విభాగం అధికారులు నివేధిక అందజేస్తారని అన్నారు. జిల్లా పోలీస్ శాఖ తీసుకుంటున్నా చర్యల వల్ల 2022 సంవత్సరంతో పోలిస్తే 2023 సంవత్సరంలో 25 రోడ్ ఆక్సిడెంట్ మరణాల సంఖ్య, 43 గాయపడిన వారి సంఖ్య తగ్గాయని అన్నారు. రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నివారించాల్సిన అవసరం ఉందని అందులో బాగంగా పోలీస్ కళా బృందం ద్వారా జాతీయ రహదారి పై ఉన్న అన్ని గ్రామాల్లో అవగాహాన కార్యక్రమాలు నిర్వహించండం జరిగిందన్నారు. ఆదేవిదంగా హైవేలపై జరిగే యాక్సిడెంట్ లకు సంబంధించి ఫస్ట్ రెస్పాండర్స్ గా ఉండేందుకు హైవేలపై ఉన్న పెట్రోల్ బంక్ వారికి, ధాబాలో పనిచేసే వారికి, యూత, విలేజెస్, కి ఫస్ట్ ఎయిడ్, సిపిఆర్ పై అవగాహన కల్పిస్తునామని అన్నారు. జిల్లా లో ఉన్న 44 బ్లాక్ స్పాట్స్(ప్రమాదాలు అధికముగా జరుగు ప్రదేశాలు) ను



పంచాయతీ రాజ్, ఆర్/బి శాఖల సమన్వయంతో ప్రమాదాల నివరణ పై దృష్టి సారిస్తునామని అన్నారు. వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదం జరిగితే ఒక నిండు జీవితం బలి కావడం జరుగుతుందని కావున ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో వీలైనంతవరకు తక్కువ వేగంతో వాహనాలు నడపాలని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నియమాలను పాటించి ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా వాహనదారులకు హెల్మెట్ లను ఇచ్చారు. అదేవిధంగా ట్రాఫిక్ నియమాలకు సంబంధించిన పోస్టర్ ను,కరపత్రాలు, ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకరరావు, డిఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ నటేష్, ఇన్స్పెక్టర్ రఫీ ఖాన్, ట్రాఫిక్ ఎస్. ఐ రామచంద్రం, ఎన్జీవో గన్ శ్యామ్ ఓజా, ట్రాఫిక్ సిబ్బంది తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్లేట్లు, పుస్తకాల పంపిణీ

జమ్మికుంట, ఫిబ్రవరి14( ప్రజా జ్యోతి): వసంత పంచమి సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని స్థానిక సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో విద్యార్థుల కు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వాసవి క్లబ్ అధ్యక్షులు లెంకలపెల్లి శరత్ కుమార్ మాట్లాడుతూ అక్షరాభ్యాసం నేర్చుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.. సరస్వతి విద్యాపీఠం ఇలాంటి మహోన్నత కార్యక్రమాలు ఎన్నో నిర్వహించి విద్యార్థులకు మనోధైర్యాన్ని, మనోబలాన్ని అందించి ఒక చక్కటి క్రమశిక్షణ కలిగినటువంటి విద్యార్థులుగా తీర్చిదిద్దాలని విద్యతోపాటు సంస్కృత రంగంలో ముందుకు సాగించాలని వారు కోరారు.. అనంతరం వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం చాలా అభినందనీయమని బాసర సరస్వతి మాత వద్దకి వెళ్లలేనటువంటి తల్లిదండ్రులు సరస్వతి మాత కరుణ కటాక్షాలు పిల్లలకు అందించడానికి అందుబాటులోనే అక్షరాభ్యాసం ఏర్పాటు చేసిన పాఠశాల ప్రిన్సిపాల్ కి, ఉపాధ్యాయులకు, నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు స్లేట్స్, స్లేట్ పెన్సిల్స్, ఎగ్జామ్ పాడ్స్, పుస్తకాలు,బుక్కులు పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కాసం నగేష్, అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి చిదురాల కృష్ణమూర్తి, జెడ్ సి రావికంటి నీలకంఠం,జిల్లా బాధ్యుడు ఆకినపల్లి శ్రీనివాస్, రేణిగుంట్ల రాజు, హరి సుమన్, అయిత రాఘవేందర్..వాసవి వనిత క్లబ్ ప్రధాన కార్యదర్శి యంసాని భాగ్యలక్ష్మి, కోశాధికారి మాడిశెట్టి రేవతి తదితరులు పాల్గొన్నారు.





# గృహ జ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**ఆన్లైన్ ప్రక్రియ వేగవంతం ఏఈ రంగు శంకర్**

సుల్తానాబాద్ ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి) అర్హులైన ప్రతి కుటుంబం గృహ జ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి ఏఈ రంగు శంకర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీ పథకాలలో ఒకటైన గృహజ్యోతి 200 యూనిట్ల కరెంటు ఫ్రీ కార్యక్రమ ఆన్లైన్ నమోదు కార్యక్రమం వేగవంతంగా నిర్వహించబడుతుందని ఏఈ రంగు శంకర్ తెలిపారు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరిని పరిశీలించి ఆన్లైన్ చేస్తున్నట్లు ఈనెల 15న చివరి తేదీ ఉన్నందున లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఏఈ శంకర్ తెలిపారు కరెంట్ అధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆన్లైన్ కార్యక్రమాన్ని ముమ్మరంగా చేస్తున్నట్లు తెలిపారు తెల్ల రేషన్ కార్డు తో పాటు ఆధార్ కరెంటు మీటర్ చెల్లింపు బిల్లు తీసుకొని వచ్చి ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని కోరారు గత కొన్ని రోజులుగా ఆన్లైన్ ప్రక్రియ స్థానిక మున్సిపల్ కార్యాలయ పై అంతస్తులో కొనసాగుతుందని ప్రజలందరూ గమనించాలని ఏఈ శంకర్ కోరారు ఈ కార్యక్రమంలో కరెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పంచాయతీ అధికారిగా ఆర్.ఏ.ఎస్.పి. లత

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 14: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి పెద్దపల్లి జిల్లాకు బదిలీపై వచ్చిన జిల్లా పంచాయతీ అధికారి ఆర్.ఏ.ఎస్.పి. లత బుధవారం బాధ్యతలు స్వీకరించారు.



### ఫిబ్రవరి 28 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్

# ఎంపికకు దరఖాస్తు చేసుకోవాలి

**షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. నాగైలేశ్వర్**

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి) , ఫిబ్రవరి –14: ఫిబ్రవరి 28 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపిక కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. నాగైలేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాల్లోని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కి రెసిడెన్షియల్ అండ్ నాన్ రెసిడెన్షియల్ పథకంలో భాగంగా ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేయడానికి పెద్దపల్లి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కి రెసిడెన్షియల్ పథకంలోని విద్యార్థులకు ట్యూషన్, హాస్టల్ వసతి, భోజనంతో పాటు రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలకు గాను విద్యార్థికి 42 వేల చొప్పున, నాన్ – రెసిడెన్షియల్ పథకంలోని విద్యార్థులకు ట్యూషన్ తో పాటు రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలకు గాను ప్రతీ విద్యార్థికి 28 వేల చొప్పున చెల్లించబడుతుందనీ తెలిపారు. దరఖాస్తు ఫారముల కొరకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయము పెద్దపల్లి యందు సంప్రదించాలని, పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను ఫిబ్రవరి 28 లోగా కార్యాలయములో అందించాలని, ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. నాగైలేశ్వర్ ఆ ప్రకటనలో కోరారు.

## జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గా ఎండి ఆయాజ్



జమ్మికుంట, ఫిబ్రవరి 14 ( ప్రజా జ్యోతి): జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గా సిరిసిల్లలో పనిచేస్తున్న మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ బదిలీపై జమ్మికుంటకు రానున్నారు. జమ్మికుంటలో ప్రస్తుతం పనిచేస్తున్న మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ బదిలీపై నర్సంపేటకు వెళ్ళనున్నారు. సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలో తనదైన మార్కు చూపిస్తూ మున్సిపల్ అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమించిన మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ జమ్మికుంటను కూడా సిరిసిల్ల మున్సిపాలిటీ లాగా అభివృద్ధి చేస్తారని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించే కమిషనర్ ఆయాజ్ పార్టీలకు అతీతంగా పనిచేస్తారని పట్టణంలోని సమస్యలను పరిష్కరిస్తారని ఇక్కడి ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నూతన కమిషనర్ గా రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది.

## బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో దివ్యదర్శనరావు

**శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు**



సుల్తానాబాద్ ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండల ప్రజా పరిషత్ నూతన అభివృద్ధి అధికారిగా దివ్యదర్శన్ రావు బుధవారం పదవి బాధ్యతలను చేపట్టారు గతంలో విధులు నిర్వహించిన శశికళ బదిలీ కావడంతో నీలగిరి దివ్యదర్శనరావు బాధ్యతలు చేపట్టారు నూతనంగా మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టిన నీలగిరి దివ్యదర్శనరావుకు ఎంపీపీ బాలాజీ రావు ఎంపీఓ ఫయాజ్ అలీ సూపరిండెండెంట్ ఫక్రుద్దీన్ సింగిల్ విండో చైర్మన్ గడ్డం మహిపాల్ రెడ్డి ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఫకీర్ యాదవ్ జూనియర్ అసిస్టెంట్ బాబా తోపాటు మీసా సత్యనారాయణ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## మల్లన్న విగ్రహ పునః ప్రతిష్టాపన మహోత్సవం

**ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**
**అన్నదాన కార్యక్రమం నిర్వహించిన అలయకమిటి నిర్వాహకులు**



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 14 ( ప్రజాజ్యోతి) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మల్లన్న ఆలయం లో విగ్రహ పునఃప్రతిష్టాపనమహోత్సవం ఘనంగా జరిగింది.గ్రామస్తులు ఒగ్గు కళాకారులతో కలసి స్వామి వారి విగ్రహాలను గోదావరి జలాలు,పంచామృతల తో అభిషేకం చేశారు. అనంతరం ఆలయం ప్రాంగణంలో శాంతి యజ్ఞం నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తాజ మాజీ సర్పంచ్ కల్లేడ లక్షణ , ఎంపిటిసి బేసెట్టి రాధ, విడిసి చైర్మన్ చైర్మన్ తెడ్డు రాజారెడ్డి , వైస్ చైర్మన్ దాసరి రాజేందర్ , సభ్యులు పశువుల రామకృష్ణ , బర్లపాటి రాజగంగారం , గాండ్ల రాజన్న , చల్లగరిగే అశోక్ , తురక రవి , నల్లపు రవి , నీరటి శంకర్ , కల్లెడ నారాయణ ,కల్లెడ గంగాధర్,దాసరి రాజన్న,దాసరి గంగనర్సయ్య,కున రాకేశ్ గ్రామస్తులు, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచుల సెంటిమెంటుతో గెలిచిన నీకు..
# మంత్రి పొన్నం విమర్శించే స్థాయి లేదు..

- రెండో విడత దళిత బంధు నిధులు అడ్డుకుంది ఎవరు..?
- ఎమ్మెల్సీ హోదాలో నిధులు ఎందుకు తీసుకుని రాలేదు..?
- నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్



జమ్మికుంట, ఫిబ్రవరి14( ప్రజా జ్యోతి): అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ మంత్రి పొన్నం ప్రభాకర్ పై హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సబబు కాదని హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.. ఈ సందర్భంగా ఒడిదల ప్రణవ్ మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి కి కనీసం పొన్నం ప్రభాకర్ పేరెత్తె అర్హత కూడా లేదని అన్నారు..మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించే నైతిక అర్హత కౌశిక్ రెడ్డికి లేదని, తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యమకారుల మనోభావాలను అర్థం చేసుకోని తెలంగాణ రాష్ట్రం కోసం వారికి అండగా తన ప్రాణాలను సైతం అడ్డు పెట్టి దేశం మొత్తం చూస్తుండగా పార్లమెంట్ సాక్షిగా ఆనాడు పెప్పర్ స్ప్రే కు గురైన మహా నేత పొన్నం ప్రభాకర్ అని అన్నారు. ఉద్యమ సమయంలో తెలంగాణ వాదుల పక్షాన ఉండకుండా ఆంధ్ర పెత్తందారుల పక్షాన చేరి ఉద్యమకారుల మీద మానుకోట సాక్షిగా రాళ్ళు రువ్విన ఉద్యమ ద్రోహి కౌశిక్ రెడ్డి నువ్వు కదా అని ప్రశ్నించారు.. నేడు అసెంబ్లీ సాక్షిగా దూషిస్తున్న పాడి కౌశిక్ రెడ్డి భార్యాబిడ్డను అడ్డుపెట్టుకొని సెంటిమెంటుతో ఓట్లు వేస్తే జైత్రయాత్రాన్ని ఓట్లు వేయనట్లయితే శివయాత్రాన్ని ప్రజలను ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి సెంటిమెంటుతో గెలిచిన పాడి కౌశిక్ రెడ్డి ఇలా మాట్లాడడం విడ్డూరంగా ఉందని వొడితల ప్రణవ్ ఎద్దేవ చేశారు.. నీకు దమ్ముంటే దళిత బంధు రెండో విడత రానటువంటి లబ్ధిదారులకు నిధులు మంజూరు చేపించాలని, ఎన్నికల సమయంలో గెలుపే లక్ష్యంగా దళిత బంధు లబ్ధిదారుల రెండో విడత నిధులను కావాలని ఆపించి నేడు కపట ప్రేమను చూపిస్తున్న పాడి కౌశిక్ రెడ్డి దీనికి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు..ప్రజా తీర్పును గౌరవించి ప్రజా ప్రతినిధిలాగా కొనసాగాలీ గాని బెదిరింపులకు పాల్పడి రాజకీయం చేయడానికి ఇది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదని ప్రజల చేత ఎన్నుకోబడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని తెలిపారు. భవిష్యత్తులో ఇంకోసారి మంత్రులను కానీ, ఇతర కాంగ్రెస్ నాయకుల గానీ విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# ప్రభుత్వ ఆశ్రమ వృద్ధులకు ఆటవిడుపు

**నాంపెల్లి, అగ్రహారంలో స్వామివారి దర్శనం**
**భజనలు, భక్తిగీతాలు, వన బోజనాలతో బిజీబిజీ**

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 14, (ప్రజాజ్యోతి): ప్రభుత్వ వృద్ధుల ఆశ్రమం వృద్దులు రోజంతా ఉల్లాసంగా.. ఉత్సాహంగా గడిపారు. ఆశ్రమం నుంచి వెళ్లి అందరూ కలిసిభజనలు.. భక్తిగీతాలు.. వన బోజనాలతో బిజీ బిజీగా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూచన మేరకు, కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాలతో ప్రభుత్వ వృద్ధుల ఆశ్రమం మండేపల్లి, ఎల్లారెడ్డిపేట నుంచి వృద్ధులను నాంపల్లి గుట్ట పై గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి బుధవారం తీసుకెళ్లారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం హాజరై వృద్ధులతో కలిసి వనభోజనాలు చేశారు. అలాగే వృద్ధులకు లక్ష్మీనరసింహస్వామి



ఆలయంలో అర్చకులు ఆశీస్సులు అందించారు. అగ్రహారంలోని ఆంజనేయస్వామి టెంపుల్ లో కూడా వారికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం నాంపల్లి గుట్ట సమీపంలోని ఎల్లమ్మ దేవాలయం దగ్గర వన భోజనాలు ఏర్పాటు చేశారు. భగవంతుడి సన్నిధానానికి వెళ్లడం ఎంతో ఆనందాన్నిచ్చిందని వృద్దులు చెప్పారు. అలాగే గుట్ట పైన ఉన్న పర్యాటక ప్రదేశంలోని ప్రతిమలను నాగసర్పం మొదలైన వాటిని చూసి ఆనందించారు. ఈ సందర్భంగా వారు భజనలు, కీర్తనలు, భక్తి గీతాలు పాడారు. వారంతా చాలా ఆనందించారు.

**కలెక్టర్ కు కృతజ్ఞతలు..**

తమకు వసతి, అన్ని సౌకర్యాలు కల్పిస్తూ తమకు అండగా ఉంటున్న ప్రభుత్వానికి వృద్దులు ధన్యవాదాలు తెలియజేశారు. తమ ఆశ్రమాల పై ప్రత్యేక శ్రద్ద చూపిస్తూ, సౌకర్యాలు కల్పిస్తున్న కలెక్టర్ అనురాగ్ జయంతికి కృతజ్ఞతలు తెలిపారు. తమకు సినిమా, విహార యాత్ర అవకాశం కల్పించారని వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ వయోవృద్ధుల ఆశ్రమం సూపరిండెంట్ మమత, అసిస్టెంట్ సూపర్డెంట్ వెంకటేష్, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ అరుణ్ భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు

# 130 నాటు కోళ్లు మృతి

**సంఘటనపై పోలీసుల ఆరా**
**విష ప్రయోగంతో కోళ్లు మృతి చెందినట్లు అనుమానాలు**

చిగురుమామిడి: ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన వీరమల్ల కుమార్ అనే రైతు గత రెండు సంవత్సరాలుగా తనకున్న మూడెకరాల పొలంలో నాటుకోళ్లు వ్యాపారం చేస్తున్నాడు. ప్రతిరోజు రాత్రి కోళ్ల ఫారం వద్ద నిద్రించేవాడు. మంగళవారం మాత్రం సాయంత్రం కోళ్లకు దాన వేసి ఇంటికి వెళ్ళాడు.బుధవారం ఉదయం తిరిగి కోళ్ల ఫారం వద్దకు వచ్చేసరికి 130 కోళ్లు మృతి చెందిఉన్నాయని బోరున విలపించాడు. ఈ సమాచారం తెలుసుకున్న ఎస్సై బండి రాజేష్, సంఘటన స్థలం వద్దకు వెళ్లి,కోళ్లఫారాన్ని పరిశీలించారు.ప్రాథమిక దర్యాప్తులో భాగంగా గుర్తు తెలియని వ్యక్తులు మందు కలిపిన బియ్యం కోళ్లకు చల్లడంతో, అవి చనిపోయినట్లు అనుమానిస్తున్నారు.కాగా వీరమల్ల కుమార్ భార్య వీరమల్ల లత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లుగా ఎస్ఐ తెలిపారు. మండల పశువైద్యాధికారి



శ్రీధర్, మందు కలిపిన బియ్యాన్ని పరిశోధన నిమిత్తం ఫోరెన్సిక్ ల్యాబ్ కీ పంపించారు. మందు కలిపిన బియ్యం ద్వారా చనిపోయా.? లేక ఇంకా ఏదైనా వ్యాధి ద్వారా చనిపోయాయా అనే విషయం తెలియాల్సి ఉందన్నారు.అయితే మహిళా సంఘంలో శ్రీనిధి లోన్ ద్వారా ఎనిమిది లక్షల రూపాయలు తీసుకొని కోళ్ళ పారం షెడ్డు ను నిర్మించుకొని కోళ్ళ పెంపకం చేస్తున్నానని, ఇలా కోళ్లు చనిపోవడంతో మూడు లక్షల రూపాయల వరకు నష్టం జరిగిందని రైతు వాపోయాడు.తనను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాడు.





## శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల లో సామూహిక అక్షరాభ్యాస వేడుకలు



జమ్మికుంట, ఫిబ్రవరి14( ప్రజా జ్యోతి): జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి అక్షరాభ్యాస వేడుకలు నిర్వహించామని పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ తెలిపినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసంత పంచమి వేడుకలలో భాగంగా పాఠశాలలోని సరస్వతి మాత మందిరం వద్ద అర్చకులు సంతోష్ చేతుల మీదుగా సరస్వతీ మాత యజ్ఞము నిర్వహించామని అన్నారు. అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించగా జమ్మికుంట పట్టణ పరిసర ప్రాంతాల్లోని గ్రామాల నుండి 60 మంది చిన్నారులకు అక్షర స్వీకారము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం జిల్లా కార్యదర్శి తేళ్ల రాజమౌళి, కౌన్సిలర్ గాజుల భాస్కర్, పాఠశాల సమితి మరియు ప్రబంధకారిణి అధ్యక్ష కార్యదర్శులు ఆవాల రాజిరెడ్డి,శీలం శ్రీనివాస్,ఆకుల రాజేందర్, దాసరి రవీందర్,గుండా తిరుపతయ్య,బుర్ర శివయ్య, రావికంటి నీలకంఠం,దొంతుల రాజకుమార్,గర్రెపల్లి నిరూపా రాణి, గర్రెపల్లి అరుణ్, ఆచార్యులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..



## పోలింగ్ సిబ్బంది వివరాలు పక్కాగా నమోదు చేయండి

**కలెక్టర్ అనురాగ్ జయంతి**

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 14, (ప్రజాజ్యోతి): ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది వివరాలు పక్కాగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కంట్రోల్ రూమ్ లో జిల్లాలో ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసే తీరును అదనపు కలెక్టర్ పి.గౌతమి తో కలిసి కలెక్టర్ పరిశీలించి, అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియలో సిబ్బందికి విధులు కేటాయించేందుకు వీలుగా అన్ని వివరాలు సక్రమంగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. వివరాలు నమోదు చేసే సమయంలో ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని వివరాలు నమోదు చేస్తున్న సిబ్బందికి కలెక్టర్ సూచించారు. ఈ నమోదు ఆధారంగా విధులు కేటాయింపుతో పాటు పోస్టల్ బ్యాలెట్ కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు.

**నమూనా ఈవీఎం, వీవీ ప్యాట్ సందర్శన**

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన నమూనా ఈవీఎం, వీవీ ప్యాట్ లను అదనపు కలెక్టర్ పి.గౌతమి తో కలిసి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించారు. ఈవీఎంలో ఓటు వేసే విధానాన్ని పరిశీలించారు. అనంతరం రిజిస్టర్ ను తనిఖీ చేశారు. వివరాలు నమోదు చేస్తున్నారా? లేదా అనే విషయాలను ఆరా తీశారు. ఓటు వేసే విధానం, వీవీ ప్యాట్ పై అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. ఎవి కార్యక్రమంలో డీఈఓ రమేష్ కుమార్, కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి, ఈ–డిస్ట్రిక్ మేనేజర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సాధికారిత కోసం కృషి

**టీ-లైఫ్ సంస్థ రాష్ట్ర ఆర్గనైజర్ దీపికా రెడ్డి**



జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) : మహిళలు అన్ని రంగాల్లో రాణించి తమకాళ్ళ మీద తాము నిలబడాలనే ధృడ సంకల్పంతో టీ–లైఫ్ అనే సంస్థను ఏర్పాటు చేశామని టీ–లైఫ్ రాష్ట్ర ఆర్గనైజర్ తాటిపర్తి దీపికా రెడ్డి అన్నారు. మహిళ సాధికారికత దిశగా అడుగులు వేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు శిక్షణ ఇప్పిస్తు, అందుకోసం తీవ్ర కృషి చేస్తున్నామని దీపికా రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలకు ఆయా రంగాల్లో శిక్షణ ఇప్పించి వారికి ఉపాది అవకశాల కల్పన కోసం టీ–లైఫ్ మహిళ ఆర్గనైజింగ్ సంస్థ జగిత్యాలలో ఏర్పాటు జరుగుతుందన్నారు. ఈ నెల16 న జగిత్యాలలో మాజీమంత్రి, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు దావా వసంత, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ భాషా, జిల్లా జడ్జి నీలిమ, అదనపు కలెక్టర్ లత,డి ఎస్పీ రఘు చందర్, డాక్టర్ కనకదుర్గ తదితర ప్రముఖులచే టి–లైఫ్ సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని టి–లైఫ్ రాష్ట్ర ఆర్గనైజర్ తాటిపర్తి దీపికా రెడ్డి తెలిపారు. మహిళలు ఈ సంస్థ ద్వారా శిక్షణ పొంది ఉపాధి అవకాశాలు పొందాలని టి–లైఫ్ జగిత్యాల జిల్లా ఆర్గనైజర్ పొన్నాల శిరీషా రెడ్డి కోరారు.

# స్కాములు చేయడం కోసమే కేసీఆర్ స్కీములు

**ప్రాజెక్టుల పేరిట లక్షల కోట్ల ప్రజాధనం దోపిడీ**
**అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో**
**కేసీఆర్ ప్రజలకు చెప్పాలి**
**మేడిగడ్డ రావడానికి ముఖం లేక నల్లగొండలో సభ**
**ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెలకాంతం**




కరీంనగర్, ఫిబ్రవరి 14, (ప్రజాజ్యోతి):మేడిగడ్డ రావడానికి ముఖం లేక నల్లగొండలో కెసిఆర్ సభ పెట్టుకున్నారని, అవసరానికి వాడు కొని వదిలేయడం కేసీఆర్ కు వెన్నతో పెట్టిన విద్య అని, చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ తీసుకొచ్చినా అని చెబుతున్న కేసీఆర్కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కెసిఆర్ కు పుట్టుకతోనే అబద్ధాలు ఆడడం అలవాటు అని అన్నారు. కెసిఆర్ స్కాములు చేయడం కోసం స్కీములు పెట్టాడని, కాళేశ్వరం ప్రాజెక్టు 35 వేల కోట్ల రూపాయల వ్యయం అయితే, దాన్ని ఒక లక్ష 30 వేల కోట్లకు పెంచి దోచుకుతిన్నారన్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీకి వచ్చి అడిగే ముఖం లేక నల్గొండలో సభ పెట్టుకొని ముఖం చాటేసాడని, కెసిఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో ప్రజలకు తెలియ చెప్పాలన్నారు. ఆరు లక్షల కోట్లు అప్పు చేసి మూడు లక్షలు ఖర్చుపెట్టి, మూడు లక్షలు జేబులో వేసుకున్నాడన్నారు. హైదరాబాదు చుట్టుపక్కల సుమారు 30 వేల ఎకరాల భూమిని బడా బాబులకు దార దత్తం చేశారని, కృష్ణ ట్రిబ్యునల్ కేంద్రం ఆధీనంలో ఉందని, 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న కృష్ణా జలాల మాట ఎందుకు గుర్తుకు రాలేదని అడుగుతున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ పోయి అక్కడ సీఎం వైఎస్ జగన్ రెడ్డితో చెట్ట పట్టాలు వేసుకుని తిరిగి, దావత్ చేసుకుని వట్టి చేతులతో వచ్చిన నీవు కృష్ణాజిల్లాల మీద మాట్లాడడం విడ్డూరంగా ఉందని, పార్లమెంటులో బీఆర్ఎస్ సభ్యులు కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తీసుకురాలేదన్నారు. తెలంగాణలో మిగులు ఉన్న బడ్జెట్ ను అప్పుల పాలు చేసి కాళీ చిప్ప చేతికి ఇచ్చావాని, 10 సంవత్సరాలలో కేటీఆర్ 500 కోట్లతోని అండర్ గ్రౌండ్ లో విలాసవంతమైన భవనం నిర్మించుకున్నది వాస్తవం కాదా అని నిలదేశారు. దుబాయిలో కవిత అత్యంత సంపన్నులు ఉండే ప్రాంతంలో మూడు ప్లాట్లు కొన్నది నిజం కాదా అని, కెసిఆర్ స్వార్ధానికి ఎంతో మంది అమాయకులు బలైయ్యారని, తెలంగాణను ఉద్యమం చేసి సాధించానని చెప్పుకుంటున్న కేసీఆర్ మాటలు పచ్చి అబద్ధాలు అని తెలిపారు. ఈనెల 17 తారీకున హైదరాబాదులోని సెంటర్ కోర్టులో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, నిజమైన ఉద్యమకారుడు అయితే కేసీఆర్ సమావేశానికి హాజరు కావాలని సూచించారు. చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ తీసుకొచ్చానని చెబుతున్న కేసీఆర్ చేసిన దొంగ దీక్ష అందరికి తెలిసిందేనాన్నారు. 2001 టిఆర్ఎస్ పార్టీని స్థాపించి, తెలంగాణ సెంటిమెంటును వాడుకున్నావు ఇది వాస్తవం కాదా అన్నారు. తెలంగాణ ఉద్యమ కారుడిని అని చెప్పుకుంటున్న కేసీఆర్ అప్పట్లో తెలంగాణ వస్తే చాలు, పదవులు వద్దని చెప్పి, పదవులను పట్టుకొని వేలాడింది కేసీఆర్ కాదా అని గుర్తు చేశారు. ఇప్పుడు పదవి లేకపోతే పిచ్చి పట్టినట్టు మాట్లాడుతున్నాడని, 2004లో సోనియమ్మ కాళ్లు మొక్కి పొత్తు పెట్టుకుంటానని బ్రతిమాలింది నిజం కాదా అని గుర్తు చేశారు. పొత్తు పెట్టుకుని పట్టుమని పది సీట్లు కూడా కేసీఆర్ గెలవలేకపోయాడని, అప్పటి ముఖ్య మంత్రి రాజశేఖర్ రెడ్డి కాళ్ళ మీద పడితే రెండు మంత్రి పదవులు ఇచ్చిండన్నారు. కుటుంబ పాలన కోసము పార్టీ పెట్టి తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి, మోసం చేసి ,దగా చేసి సెంటిమెంటును వాడుకున్నాడని, పార్టీ నిర్మాణం చేసుకున్నావు ఇది నిజం కాదా అన్నారు. కాంగ్రెస్ పార్టీ లేకపోతే నీకు బ్రతుకు ఎక్కడిదని, 2008లో చంద్రబాబు నాయుడు కాళ్లు మొక్కి పొత్తు పెట్టుకున్నావని, వైయస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయాక తెలంగాణ కోసం దీక్ష చేస్తానని చెప్పి ముందే కడుపు నిండా తిని దొంగ దీక్ష చేపట్టాడన్నారు. దీనికి సాక్ష్యం నిమ్స్ డాక్టర్లు అన్నారు. దొంగ దీక్షను నిజమని నమ్మి శ్రీకాంతచారితో పాటు వందల మంది ఆత్మహత్య చేసుకున్నారన్నారు. హరీష్ రావుకు పెట్రోల్ దొరికింది కానీ అంటి పెట్టుకోవడానికి అగ్గిపెట్టి దొరకలేదని, ఈ నటనను చూసి అమాయక ప్రజలు ప్రాణాలు తీసుకున్నారన్నారు. కేటీఆర్, కవిత, హరీష్ రావు చివరికి నువ్వెందుకు ఆత్మహత్య చేసుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ కుటుంబంలో ఎందుకు ఒక్కరూ చావలేదన్నారు. 1200 ఉద్యమకారుల చావుకు కెసిఆర్ కారణం అని, ఉద్యమం అంటే ఇంట్లో కూర్చుని పెగ్గుల మీద పెగ్గులు కొట్టడం కాదన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చేవరకు కొండల లక్ష్మణ్ బాపూజీ లాంటి వారు పదవులు తీసుకొనని చెప్పి ఉద్యమంలో పాల్గొన్నాడని, ఆయన కాలిగోటికి కూడా కేసీఆర్ సరిపోడన్నారు. ఆనాడు ఉద్యమకారులంతా గజ్జెల కాంతం తోటి వస్తే చంద్రబాబు నాయుడు దగ్గరికి వెళ్లి తెలంగాణ బిడ్డలు చనిపోతున్నారని బ్రతిమిలాడి కేంద్రానికి లేక రాయించానని, 2014 లో తెలంగాణ ఉద్యమకారుల మీద అమరుల మీద నిర్మించుకున్న బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యమకారులు నడిరోడ్డునపడ్డారన్నారు. కనీసం కలవడానికి వస్తే అనుమతించలేదన్నారు. గద్దర్ లాంటి పెద్దమనిషి కలవడానికి వస్తే, పర్మిషన్ ఇవ్వకపోతే ఇంటి ముందు మూడు గంటలు నిరీక్షించి వెనుతిరిగి వెళ్లడం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమకారుల గోస కేసీఆర్ కు తగులుతుందని అన్నారు.

## ఖని లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



గోదావరిఖని, ఫిబ్రవరి14 (ప్రజా జ్యోతి) రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో బుధవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి.స్థానిక జవహర్ నగర్ సరస్వతీ విద్యా మందిర్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో మాఘ శుద్ధ పంచమి సరస్వతీ మాత జన్మదినం సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.పాఠశాల అధ్యక్షులు సోమారపు లావణ్య అరుణ్ కుమార్ హాజరై 35 మంది పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు.గాయత్రీ యజ్ఞం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాఘ శుద్ధ పంచమి వసంత పంచమి న అక్షరాభ్యాసం జరుపుకోవడం అనాధిగా వస్తుందన్నారు. పిల్లలకు అక్షరాభ్యాసం చెయిస్తే పిల్లలు ఉన్నత విద్యావంతులౌతారని,తెలంగాణ లో విద్యాపీఠం ఆధ్వరంలో దాదాపు 200 పాఠశాలలు నడుస్తున్నాయని, శిక్షణ పొందిన నైపుణ్యత కలిగిన ఉత్తమ ఆచార్యులచే విద్యా బోధన జరుగుతుందని, సంస్కృతిని సాంప్రదాయాలను, దేశ భక్తిని పెంపొందిస్తూ అన్ని రంగాల్లో పిల్లలకు వికాసం జరిగేలా విద్యనందిస్తామని, పాఠశాలకు మళ్ళీ పూర్వ వైభవం తీసుకువచ్చేలా అందరూ పిల్లలను చేర్పించాలని కోరారు. అక్షర స్వీకారం స్వీకరించిన పిల్లలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి గంధం రవీందర్, విద్యాపీఠం జిల్లా సహకార్యదర్శి గోటికార్ శ్రీనివాస్, రాచమల్ల జనార్ధన్, విజయగిరి వేంకటేశ్వర్లు, రమణా రెడ్డి, ఇసంపెల్లి వెంకన్న, వేపూరి రామన్న, సాదుల లక్ష్మీ నర్సయ్య, జంగ అనిల్ పాల్గొన్నారు.

**శారద నగర్ లో**

స్థానిక శారద నగర్ జ్ఞాన సరస్వతి మాత దేవాలయంలో అక్షరాభ్యాసం, హోమం నిర్వహించారు . బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి శిశుమందిర్ లో పాఠశాల అధ్యక్షుడు బంక రామస్వామి హాజరై సుమారు 105 మంది పిల్లలు అక్షరాభ్యాసం చేయించారు. జవహర్ నగర్ పాఠశాల అధ్యక్షురాలు సోమారపు లావణ్య అరుణ్ కుమార్, భగవాన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్, రమాకాంత్ ,జనార్ధన్ ,కే .సావిత్రి, స్రవంతి,శ్రీకారం అనంతరం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో ఘనంగా వసంత పంచమి వేడుక

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 14 ( ప్రజాజ్యోతి) : మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం వాసవి విద్యా కమిటీ ,స్థానిక వాసవి పాఠశాల లో వసంత పంచమి ని పురస్కరించుకొని సరస్వతి మాత విగ్రహానికి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు, ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మైలారపు లింబాద్రి, ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కోట సుమన్, ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి ఎల్మి రవి, సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్, వాసవి విద్యా కమిటీ కార్యదర్శి బండారి సదాశివకుమార్, కోశాధికారి చిలమంతుల శివ, సంయుక్త కార్యదర్శి అరుణ్, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, సాంస్కృతిక కమిటీ అధ్యక్షుడు చింతల లవ కుమార్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి లో పసుపు కొనుగోల్లు ప్రారంభం



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 14 ( ప్రజాజ్యోతి) : మెట్ పల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం పసుపు కొనుగొల్లు ప్రారంభమయ్యాయి. వసంత పంచమి సందర్భంగా పలువురు పసుపు వ్యాపారులు పసుపు ను పరిశీలించి కొనుగోలును ప్రారంభించారు.కాడి క్వింటల్ గరిష్ట ధర12,888,కనిష్ట ధర 8311,గోళ పసుపు క్వింటాలు గరిష్ట ధర 11666,కనిష్ట ధర 8366,చుర పసుపు గరిష్ట ధర 11,111,కనిష్ట ధర 8626 గా అమ్మకాలు జరిగాయి.ఈకార్యక్రమంలో అడ్తి వ్యాపారులు, కోనుగోలు దారులు,మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి కళ్యాణం

వేములవాడ, ఫిబ్రవరి 14, (ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని జూపల్లి గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం వేములవాడ రాజన్న ఆలయ అధికారుల ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం వైభవముగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, నూగురి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్ విడుదల**



వేములవాడ, ఫిబ్రవరి 14, (ప్రజాజ్యోతి): కేంద్ర బిజెపి ప్రభుత్వం బీడీ కార్మికుల హక్కులను కాలరాస్తున్న వైఖరికి నిరసనగా ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయ వంతం చేయాలని బోయిపల్లి మండల కేంద్రంలో బుధవారం బీడీ కార్మికులతో సీఐటీయూ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె పోస్టర్ విడుదల చేశారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా వేము లవాడ పట్టణంలోని తిప్పాపురం బస్టాండు వద్దకు రావాలని మండలంలో పనిచేస్తున్నటువంటి బీడీ కార్మికులందరికీ పిలు పునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరైన వేతనాలు, పూర్తిస్థాయి పనిరోజులు కల్పించడంలో అలాగే వారికి ఆరోగ్య భద్రత, ప్రమాద బీమా సౌకర్యం లాంటి కల్పిం చడంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వ తీరుతో కార్మికులు తమ హక్కులను కోల్పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్, బీడీ కార్మికులు మహేందర్, భాస్కర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ఢీకొట్టిన కారు



వేములవాడ, ఫిబ్రవరి 14, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణ పరిధిలోని కొనాయిపల్లి శివారులో బుధవారం రోడ్డు ప్రమాదం సంభవించింది. ఎపీ15బీజే2349 నంబర్ గల కారు అతి వేగంగా వచ్చి ఎదురుగా వస్తున్న ఆటో ట్రాలీని డీకొనగా, ఆటోలో ప్రయాణిస్తున్న మర్రిపల్లి గ్రామానికి చెందిన తుపాకుల అర్జున్ కు గాయాలయ్యాయి. బాధితుడిని వెంటనే ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతున్నాడు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సోషల్ మీడియా లో ఎస్ఐ రవి ప్రసాద్ కు వెల్లివెత్తిన ప్రశంసలు

రామగిరి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) : రామగిరి పీఎస్ లో మూడేళ్ల పాటు విధులు నిర్వహించిన ఎస్ఐ కటికే రవి ప్రసాద్ ఇటీవల జరిగిన పోలీసు బదిలీల లో రామగుండం కమిషనరెట్కు వీఆర్ గా బదిలి చేయబడ్డారు. ఈ సంధర్భంగా ఎస్సై రవి ప్రసాద్ కు సోషల్ మీడియా వేదికగా కృతజ్ఞతలతో పలువురు ప్రశంసలు తెలియజేశారు. రవిప్రసాద్ రామగిరి పిఎస్ లో ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి బదిలి అయ్యే వరకు పారదర్శకత తో విధులు నిర్వర్తించారనీ, శాంతి భద్రత ల పరిరక్షణలో ఆయన తీసుకున్న చర్యల పై పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులు సోషల్ మీడియా వేదిక గా తమ ప్రశంస ల తో కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# మహిమాన్వితం మత్స్యగిరీంద్ర స్వామి దివ్య క్షేత్రం

**నేటినుండి పంచాహ్నిక బ్రహ్మోత్సవాలు**
**20న కళ్యాణం, 24న జాతర, 25న పుష్పయాగం (నాఖబలి)**

శంకరపట్నం, జనవరి 15 (ప్రజాజ్యోతి) కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలో వరంగల్– కరీంనగర్ మార్గంలో జాతీయ ప్రధాన రహదారికి పక్కన నాడు సుమారు 1100 సంవత్సరాల క్రితం ఏకశిల గుట్టపై శ్రీ స్వయంభు శ్రీ మత్స్య గిరింద్ర స్వామి వెలిశాడు.

**స్వర్ణరూప మత్స్యగిరీంద్ర స్వామి వెలిశాడు ఇలా...**

శ్రీ మహా విష్ణువు దశావతారాలలో మొదటి అవతారమైన శ్రీ మత్స్య గిరింద్ర స్వామి పూర్వకాలం కలియుగాంత సమయంలో బ్రహ్మదేవుడు పవళించు సమయాన మరల సృష్టికోసం ఆలోచిస్తుండగా ఆయన చెవి నుండి సోమకాసురుడు అనే రాక్షసుడు ఉద్భవించి బ్రహ్మ దేవుని నుండి వేదాలు అపహరించి జలమయమైన ఈ సృష్టిలో కొత్తగట్టులోని ఏకశిల గుట్టపై గల కోనేటి సొరికలో దాక్కొని తానే బ్రహ్మను కావాలనుకుని వేదాలను అధ్యయనం చేయసాగాడు. అంతలో నిద్రలేచిన బ్రహ్మదేవుడు అంధకారమైన సత్యలోకమును చూసి వేదాలు పోయాయని గ్రహించి, విశ్వసృష్టిని కాపాడడం కోసం వేదాల ఆచూకీ కనుగొనడానికి బ్రహ్మదేవుడు కఠోర తపస్సుని ఆచరించి శ్రీ మహావిష్ణువుని వేడుకొన్నప్పుడు సాక్షాత్కరించిన శ్రీమహావిష్ణువు మత్స్య రూపము ధరించి జలమయమైన సృష్టిలో వెతుకుతుండగా ఆనాడు కొత్తగట్టు కోనేటిలో వేదాలను తస్కరించిన రాక్షసుడు సోమకాసురుడుని గుర్తించి, అతడిని వధించి, వేదాలను కాపాడి బ్రహ్మదేవుడికి అందించాడు. సృష్టి ప్రారంభానికి కారణమైన శ్రీ మహావిష్ణువుని బ్రహ్మాది దేవతలు ఎల్లవేళలా నీ దర్శన భాగ్యము కావాలని కోరుకోగా సువర్ణ మత్స్యరూపుడై ఏకశిల గుట్టపై గల గుహలో స్వయంభుగా వెలిసెను. ఇక్కడ స్వామి వారు సువర్ణ మత్స్య రూపుడై భక్తులకు దర్శనం ఇస్తాడు. గడుస్తున్న కాలంలో నాటి కాకతీయ గణపతి మహారాజు ఈ మార్గం గుండా ఓరుగల్లు పాలిత పరిధిలోని మలంగూరు సామంత రాజ్యానికి వెళ్లేటప్పుడు అలసట కలిగి ఏకశిల గుట్టపై రాత్రి వేళ నిద్రిస్తుండగా కలలో శ్రీ మత్స్య గిరింద్ర స్వామి కనిపించి ఆలయ నిర్మాణం చేపట్టాలని ఆజ్ఞాపించగా నాటి గణపతి మహారాజు శ్రీ మత్స్యగిరింద్ర స్వామి ఆలయం నిర్మించిణారని స్థల పురాణం. ఇక్కడ స్వర్ణ మత్స్య రూపంలో వెలసిన శ్రీ మహా విష్ణువు మత్స్యవతారాన్ని భక్తులు నేరుగా చూడలేరు. గర్భాలయంలో కుడి వైపున గుహలో వెలిసిన శ్రీమహావిష్ణువు స్వర్ణ మత్స్య రూప ప్రతిబింబం అద్దంలో కానవస్తుంది. ముందు భాగంలో స్వామి వారితో పాటు శ్రీనిల, భూదేవి అమ్మవార్ల విగ్రహాలు దర్శనమిస్తాయి. అదేవిధంగా ఈ ఆలయంలో శ్రీ మత్స్యగిరి స్వామి తో పాటుగా ఏకశిల గుట్టపై స్వామివారి ప్రక్కనే మరొక గుహలో భారీ ఆకారంలో ఉగ్ర నరసింహ స్వామి, శివుడు,ఆంజనేయస్వామి, పోచమ్మ మాత, ఆలయముల తోపాటు నవగ్రహాల మందిరం, సుందర కళ్యాణమంటపంతో వేదాలను అపహరించిన సోమకాసురుడు దాక్కొనిన కోనేరు ఉన్నాయి. జాతీయ రహదారి గుండా ప్రయాణించు వారికి 27 అడుగుల స్వామివారి భారీ విగ్రహం కనువిందు చేస్తుంది. ఇలా అనేక రూపురేఖలు సంతరించుకుంటూ ప్రశాంత వాతావరణము సంతరించుకొని పర్యాటకంగాను, సినిమాలు, లఘు చిత్రాలు, బతుకమ్మ, జానపద గీతాలు చిత్రీకరణకు ఆలవాలమవుతున్నది.

**క్షేత్ర పాలకునిగా ఉగ్ర నరసింహస్వామి**



శ్రీ మత్స్య గిరింద్ర స్వామి క్షేత్రపాలకుడు ఉగ్ర నరసింహ స్వామి

శ్రీ మత్స్య గిరింద్ర స్వామి వెలసిన ఏకశిలగుట్టకి ఎదురుగానున్న మునుల గుట్టపై గల ఉగ్ర నరసింహస్వామి మహోగ్రరూపం ధరించగా గుట్టకి ముందు నున్న గ్రామము మంటలు రగిలి తగలబడిపోయింది. ఆపై ఆ గ్రామము ఏకశిల కొండకి ఎడమ ప్రక్కన వెలసింది. శ్రీ మత్స్య గిరింద్ర స్వామి వెలసిన నాటి నుండి శేషం వంశీయులు పూజారులుగా స్వామి వారికి నిత్య కైంకర్య సేవలు చేస్తూ మునుల గుట్టపై గల ఉగ్ర నరసింహుడి సేవలకి గుట్టను ఎక్కి, దిగడంలో పూజారులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వామివారికి విన్నవించుకోగా వారిని గుర్తించిన శ్రీ మత్స్య గిరింద్ర స్వామి ఉగ్రనరసింహుడిని తన క్షేత్రపాలకుడిని చేసుకొని తన ఆలయం పక్కనే ఆయనకు చోటును కల్పించాడు. ఆపై ఆలయ నిర్మాణం జరిగింది. ఇక్కడ మరొకసారి స్వామివారు మహోగ్ర రూపం ధరించగా స్వామివారికి ఎడమ పక్కన వెలసిన గ్రామము మరొకసారి తగలబడిపోయింది. మహోగ్ర రూపంతో రగులుతున్న నరసింహ స్వామిని చల్లార్చడానికి స్వామివారి చెంతన శ్రీ లక్ష్మి అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. నాటి రజాకారులు హిందూ దేవాలయాలపై దాడులు చేస్తూ, ధ్వంసం చేస్తున్న క్రమంలో ఈ మత్స్య గిరింద్ర స్వామి గుట్టపై గల ఉగ్ర నరసింహుని ఆలయంలో అమ్మవారి విగ్రహన్ని రజాకార్లు తల నరికి ఓ సంచిలో వేసుకుని తీసుకెళుతుండగా నేటి వీణవంక మండలం బేతికల్ గ్రామానికి చెందిన నాటి విడపు వంశీయ పద్మశాలీలు అడ్డుకొని సంచిలో నుండి రక్తం కారుతున్న దానిని గమనించి వారిని అడ్డుకొని తలని తీసుకువచ్చి శ్రీలక్ష్మి అమ్మవారి తలని విగ్రహానికి అమర్చారు. అప్పుడు ఉగ్రరూపం నుండి శాంతించి నరసింహస్వామి బేతిగల్ గ్రామ విడపు వంశీయుల పద్మశాలీలకు ఇకనుండి ప్రతి ఏటా జరుగు కళ్యాణ ఉత్సవమునకు మొదటగా నూతన వస్త్రాలు, అమ్మవారికి పుస్తె మట్టెలు,అందజేయడంతో కళ్యాణం కార్యక్రమాలు జరుగుతాయని వరం ఇచ్చాడు. ఈ ఆనవాయితీ ఆనాటి నుండి ఈనాటి వరకు కొనసాగుతుండడం విశేషం. ఆపై శ్రీ మత్స్య గిరింద్ర స్వామి గుట్టవెనుక పశ్చిమం వైపు కొత్తగా ఏర్పడిన గ్రామమే కొత్తగట్టు గ్రామముగా పేరుగాంచింది.

మహిమాన్వితుడు శ్రీ మత్స్య గిరింద్ర స్వామికి ఏడాది పొడవున నిత్యం సుప్రభాతం, మేలుకొలుపు, ద్రావిడ ప్రబంధం, నిత్యరాధన, బాలభోగం,విష్ణు సహస్రనామ పఠనం, అఖండ దీపారాధన, విశ్వకేశవ ఆరాధన పల్లకి సేవ వంటి విశిష్ట పూజలు అందుకొంటున్నాడు. నిత్యం ఎంతోమంది భక్తులు స్వామివారిని దర్శించుకుని కోరికలు కోరుకొని మొక్కులు పెడుతుంటారు. అలాగే అనేకంగా వివాహాలు జరుగుతుంటాయి. ఇక్కడ సంతానలేమి కలిగిన వారికి సంతాన ప్రాప్తి కలుగుతుందని, చర్మవ్యాధులు కలిగిన వారు కోనేటిలో స్నానమాచరిస్తే ఆ వ్యాధులు తొలగిపోతాయని, రైతులు పండించే పంటలలో దోమకాటు,తెగులు వంటివి సోకితే ఈ కోనేటి నీటిని పంటలపై చల్లితే అవి తొలగిపోయి పసిడి పంటలు పండుతాయని, కాల సర్ప దోషం, కుజదోషం కలిగిన వారు స్వామిని సేవించడం వలన ఆయా దోషాలు తొలగిపోయి కళ్యాణం జరుగుతుందని, సంతానం కలుగుతుందని,ఆరోగ్యం బాగుపడుతుందని ఆర్థిక, ఉద్యోగ, వృత్తిపరమైన అభివృద్ధి కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయని, అవే భక్తుల విశ్వాసమని, భారతదేశంలోనే శ్రీ మత్స్య గిరింద్ర స్వామి కొలువుదీరిన రెండవ ఆలయముగా ప్రసిద్ధిగాంచి, మత్స్యగిరీంద్రుడు కోరిన వారి కొంగు బంగారమై, భక్తుల కోరికలను తీరుస్తూ శ్రీ మత్స్య గిరింద్ర స్వామి గుట్టగా పేరు ప్రఖ్యాతులను గాంచి అక్కడ స్వయంభుగా కొలువుదీరి నిత్య కైంకర్యాలను అందుకొనుచు అజరామరంగా వెలుగొందుతున్నాడు అని నిత్యం ధూప, దీప నైవేద్యాలు సమర్పిస్తూ కైంకర్యాలు నిర్వహించే శేషం వంశ అర్చకులు తెలిపారు.

**అంగరంగ వైభవంగా స్వామివారి జాతర**

ఏకశిలా గుట్టపై శ్రీ మత్స్య గిరింద్ర స్వామి వారి ఆలయం ప్రతి ఏటా మాఘ మాసంలో అధ్యాయనోత్సవాలతో మొదలై పంచహ్నిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. బ్రహ్మోత్సవాలలో ముఖ్యంగా భీష్మ ఏకాదశి రోజున కళ్యాణం, పౌర్ణమి రోజున జాతర అమరుసటి రోజున పుష్ప యాగం, నాఖబలి ఉత్సవాలు బ్రహ్మాండంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దేవాదాయశాఖ చేత నిర్వహించబడతాయి.16న స్వామి వారి కళ్యాణం, 5వ తేదీ పౌర్ణమి 24 జాతర, నాఖబలి, పుష్పయాగం నిర్వహించబడతాయని,ఈ స్వయంభూ శ్రీమత్స్య గిరింద్ర స్వామి జాతరకు తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, చత్తీస్గడ్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుంటుంటారని, కొత్తగా ఏర్పడిన కరీంనగర్ జిల్లాలోనే రెండవ అతిపెద్ద దేవాలయముగా విరాజిల్లుతున్నది. దానికి తగినట్లుగా ఆలయాన్ని అంగరంగ సుందరంగా పూల తోరణాలతో,విద్యుత్ దీపాలతో అలంకరించి, భక్తులకు సకల సౌకర్యాలను సమకూర్చడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులు గరిగే ప్రభాకర్, ముకిరాల కళింగరావు, తీగల కుమారస్వామి, కేశినేని అయిలయ్య, ఎడ్ల తిరుపతి, కొయ్యడ నీలమ్మ తాడిచెర్ల కవిత తీగల సంపత్, కోరెం తిరుపతిరెడ్డి, రామగిరి సునీత, మాడ తిరుపతిరెడ్డి, ఉమ్మెంతల సుగుణాకర్ రెడ్డిలు పేర్కొన్నారు.

**మత్స్యగిరింద్ర స్వామి విశిష్టత**

వైష్ణవ దేవాలయాలలో విష్ణు వికి విష్ణువే క్షేత్రపాలకుడిగా ఉండడం ఇక్కడ విశేషం. అదేమిటంటే శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీమహావిష్ణువు అవతారాలలోని వెంకటేశ్వర స్వామికి వరాహవతారంలో శ్రీ మహావిష్ణువు క్షేత్రపాలకునిగా ఉండగా, కొత్తగట్టు లోని శ్రీ మత్స్య గిరింద్ర స్వామికి నరసింహ అవతారంలో ఉన్న శ్రీమహావిష్ణువు తనకు తానే క్షేత్రపాలకుడిగా ఉండడం విశేషం. దేశవ్యాప్తంగా వైష్ణవ చరిత్రలో ఈ రెండు చోట్ల మాత్రమే ఇలాంటి ఆలయాలు ఉండడం విశిష్టతను సంతరించుకున్నాయి.

**నాటి నుండి నేటి వరకు స్వామివారి సేవలో**

కొత్తగట్టులోని శ్రీ మత్స్య గిరింద్ర స్వామి ఆలయంలో శేషం పూజారులను ప్రత్యేకంగా పేర్కొనవచ్చు. ఆలయం ఏర్పడిన సుమారు పదకొండు దశాబ్దాల కాలం నాటి నుండి కూడా శేషం వంశానికి చెందిన అర్చకులు మాత్రమే ఈ దేవాలయంలో స్వామి వారి దీప దూప నైవేద్యాలను సమర్పిస్తూ ఏడాది పొడవును వివిధ సందర్భాలలో పలు రకాల పూజలతో స్వామివారిని సేవిస్తున్నారు, ఇప్పుడు శేషం మురళీధరచార్యులు ,మాధవాచార్యులు ప్రధానార్చకులుగా కొనసాగుతున్నారు.





గర్భాలయంలో శ్రీ మత్స్యగిరింద్ర స్వామితో భూదేవి శ్రీ నీలాదేవి





## నాగంపేటలో పాఠశాలలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

గంభీరావుపేట ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి): వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని నాగంపేట గ్రామంలో బుధవారం రోజున మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం రుద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో కన్నుల పండుగ జరిగింది. పురోహితులు రాచర్ల రవిచంద్ శర్మ గారిచే పూజా కార్యక్రమం అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన రవిచంద్ శర్మ గారు రుద్ర ఫౌండేషన్ వారు చేసిన సేవకార్యక్రమాలని ప్రశంసించి ఫౌండేషన్ కు ఆర్థిక సహాయంగా 100116/- ఇవ్వడం జరిగింది. అదే విధంగా గొల్లపల్లికి చెందిన ప్రముఖ వైద్యులు కొండ ఆంజనేయులు గారు సరస్వతి విగ్రహ షెడ్ నిమిత్తం 18000/- ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ మెరుగు నాగభూషణం గారు పాఠశాల ప్రధానోపాధ్యాలు, గ్రామ ప్రజలు, రుద్ర ఫౌండేషన్ సభ్యులు దోమకొండ ఎల్లం, విజయ్, తిరుమల్, సంజీవ్, భగవాన్, భరత్, లక్ష్మి నారాయణ, మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు కమిషనర్లను వెంటనే నియమించాలి

**రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన**
**ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర కమిటీ మెంబర్ ఒడేటి చంద్రశేఖర్ రెడ్డి**
**ప్రజాసమస్యలను నీరుగార్చడానికే**
**జాప్యం చేస్తున్నారంటూ ఆవేదన**



రామగిరి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) : భారత రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు లభించిన బ్రహ్మాస్త్రమైన సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) రాష్ట్ర కమిషనర్ ను, మానవ హక్కుల ఉల్లంఘన జరగకుండా చూడాల్సిన మానవ హక్కుల కమిషన్ లో చాంచలకులను వెంటనే నియమించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర కమిటీ మెంబర్ ఒడేటి చంద్రశేఖర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రామగిరి మండల కేంద్రంలో బుధవారం ఎన్హెచ్ఆర్సి మండల అధ్యక్షుడు ఎస్.శ్రీనివాస్ అధ్యక్షతన రాష్ట్ర ఈసీ సభ్యులు ఒడేటి చంద్రశేఖర్ రెడ్డిలతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో గత ప్రభుత్వం హయాంలో రాష్ట్ర సమాచార హక్కు శాఖలో కమిషనర్ నియమీంచక సెక్షన్ 19(3) ప్రకారం పరిష్కరించవలసిన సమస్యలు, దరఖాస్తులు ఎన్నో పెండింగ్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మానవ హక్కుల ఉల్లంఘన, అధికార దుర్వినియోగాలు జరిగినప్పుడు ఏకైక పరిష్కార కేంద్రమైన హెచ్ఆర్సిలో కూడా కమిషనర్లను నియమించకపోవడం హక్కులను కాలరాయడమేనని అన్నారు. ప్రభుత్వ పాలన వ్యవస్థలో ప్రతి భారత పౌరుడు సామాజిక బాధ్యతగా అవినీతి అక్రమాలను నిరోధించడానికి పేద ప్రజలకు ఆర్టీఐ మరియు హెచ్ఆర్సీ ల ఆవశ్యకత ఎంతో ఉందని డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య స్పష్టం చేశారు. గత ప్రభుత్వ పాలన కాలంలో లోటు పాట్లను కప్పిపుచ్చడానికే ఈ రెండు శాఖలను నిర్వీర్యం చేశారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇకనైనా నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ రెండు శాఖలలో కమిషనర్లను నియమించాలని ఒడేటి చంద్రశేఖర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అవసరమైతే 33 జిల్లాల నుంచి జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా విజ్ఞప్తులను ప్రభుత్వానికి తెలియజేస్తామని స్పష్టం చేశారు. సమర్థులైన రిటైర్డ్ జడ్జిలను ఈ రెండు శాఖలకు కమిషనర్లుగా నియమించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# సింగరేణి కార్మికులు సమ్మెకు దూరంగా ఉండాలి

గోదావరిఖని, ఫిబ్రవరి14 (ప్రజా జ్యోతి): కొన్ని కార్మిక సంఘాలు ఈ నెల 16న తలపెట్టిన ఒకరోజు సమ్మెకు సింగరేణి కార్మికులు దూరంగా ఉండాలని సంస్థ చైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. కార్మిక సంఘాలు ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి కార్మికులకు సంబంధించినవి కావని గుర్తు చేశారు. సింగరేణి యజమాన్యం తీర్చగలిగే డిమాండ్లు ఏవి లేవని , సింగరేణి పరిధిలోని సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని అటువంటప్పుడు కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనవలసిన అవసరం లేదని ఒక సారి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.ఇప్పటికే వివిధ కారణాల వల్ల ఈ ఆర్థిక సంవత్సరం లో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి ఓవర్ బర్డెన్ తొలగింపు లలో కొంత వెనకబడి ఉన్నామని, ఈ



సమయంలో లక్ష్యసాధనకు ప్రతిరోజు సాధించే ఉత్పత్తి కూడా ఎంతో తోడ్పాటునందిస్తుందని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగడానికి నిర్దేశించిన ఉత్పత్తి సాదిస్తూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు.ఒక్కరోజు సమ్మె చేస్తే సంస్థ నష్ట పోయే ఉత్పత్తి విలువ సుమారు రూ.85 కోట్లు ఉంటుందని, కార్మికులు సుమారు రూ.18 కోట్ల వేతనాలు కోల్పోతారని గుర్తు చేశారు.గత ఆర్థిక సంవత్సరం 2022-23 లో 67.14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 66.69 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా జరిపి రూ.2,222.46 లను లాభాలను ఆర్జించామని , ఆ లాభాల నుండి లాభాల బోనస్, పిఎల్ఆర్ బోనస్ లు ఉద్యోగులకు చెల్లించడంతో పాటు వివిధ సంక్షేమ పథకాలను కూడా అమలుచేశామని,ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 59.13 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించామని, మిగిలిన 47 రోజులలో లక్ష్య సాధన కు ప్రతిరోజు శ్రమించాలని కోరారు. ఫిబ్రవరి 16న తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు దూరంగా ఉండి విధులకు హాజరయి 2023-24 ఆర్థిక సంవత్సర ఉత్పత్తి లక్ష్య సాధనకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అక్రమ మట్టి తవ్వకాలు, తరలింపులపై కఠిన చర్యలు



**ఏడీ మైన్స్ ఎం రఘుబాబు**
**చెరువు మట్టిని అక్రమంగా**
**నిల్వ చేసినందుకు జరిమానా**

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 14, (ప్రజాజ్యోతి): అక్రమ మట్టి తవ్వకాలు, నిల్వలు, తరలింపులపై కఠిన చర్యలు తప్పవని, చట్ట ప్రకారం మైనింగ్ అధికారుల ముందస్తు అనుమతి తప్పనిసరి తీసుకోవాలని మైనింగ్ శాఖ సహాయ సంచాలకులు ఎం రఘుబాబు తెలిపారు. మంగళవారం బోయినిపల్లి మండలం కేంద్రంలో 567 సర్వే నెంబర్ గల స్థలంలో అక్రమంగా నిల్వ చేసిన సుమారు 1500 మెట్రిక్ టన్నుల చెరువు మట్టిని గుర్తించి, 1 లక్షా 80 వేల రూపాయల జరిమానా విధించి, ప్రభుత్వ ఖజానాలో జమ చేశారు. అక్రమ మట్టి తవ్వకాలు, రవాణాపై మార్చి 31 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఖనిజాలను తవ్వడం, నిల్వ చేయడం, రవాణా చేయాలంటే ముందస్తుగా మైనింగ్ శాఖ నుండి అనుమతి పొందాలని, లేకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఏడీ స్పష్టం చేశారు. జిల్లా పరిధిలో ఎక్కడైనా అక్రమంగా మట్టిని తరలించినా, తవ్వకాలు చేసినా, నిల్వ చేసినా సమాచారం అందించాలని తెలిపారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న దుద్దిళ్ల శ్రీను బాబు

మంథని టౌన్, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) : మంథని కమాన్పూర్ మండలాల్లో బుధవారం పలు వివాహ వేడుకలకు రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిళ్ల శీను బాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మంథని మండలంలోని మహాలక్ష్మి గార్డెన్స్ లో చాట్లపల్లి నేహా నిఖిల్, గంగాపూరి ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో పొనగంటి హిమబిందు ప్రశాంత్ కుమార్, ఎడ్ల శ్రుతి సతీష్, కమాన్పూర్ మండలంలో రాచకొండ రజిత బీంరాజ్ కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.



అలాగే కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్ కూమార్తె శ్రికృతి కర్ణ వేదన కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.

## విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యం కోసం పని చేయాలి

**జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి**

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) : విద్యార్థి దశనుండే ఉన్నత లకక్ష్యాలను ఎంచుకుని మంచి మార్గంలో నడవాలని జగిత్యాల జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ను జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ బి.జగన్ మోహన్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ విద్యార్థులను అన్ని రంగాల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. నేటి సమాజంలో విద్యార్థులు యువకులు మద్యం, మత్తుకు బానిసలు కాకుండా జాగ్రత్త పడలన్నారు. అఖిల భారత విద్యార్థి సమైఖ్య విద్యార్థి ఉద్యమాలతో పాటు విద్యార్థులను చైతన్య పరిచే కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని డిఈఓ జగన్మోహన్ రెడ్డి కోరారు. రాబోయే ఎస్సెస్సి బోర్డ్ పరీక్షలలో ప్రతి విద్యార్థి మంచి గ్రేడ్లు సాధించి తల్లిదండ్రులు, పాఠశాల, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్, పట్టణ అధ్యక్షుడు శివసాయిరెడ్డి, సంయుక్త కార్యదర్శి రాహుల్, కౌన్సిల్ సభ్యుడు నాగరాజు, ఓంకార్, అనిల్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.






## రోడ్డు భద్రతపై ఆటో డ్రైవర్లకు అవహన

వేములవాడ, ఫిబ్రవరి 14, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణ పరిధిలో ఆటో డ్రైవర్లకు బుధవారం డీఎస్పీ నాగేంద్ర చారి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవల్లో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నాగేంద్ర చారి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు తప్పని సరిగా పాటించాలని సూచించారు. రాబోవు శివరాత్రి గురించి తగు ట్రాఫిక్ సూచనలు చేశారు. వారి వెంట పట్టణ సీఐ కరుణాకర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులకు ఐడి కార్డులు అందించిన కొండూరు గాంధీ



గంభీరావుపేట పిబ్రవరి 14 ( ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని కేజీ టు పీజీ లోనిఉర్దూ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఐడి కార్డులను రాష్ట్ర నాయకులు కొండూరు గాంధీ చిన్నారులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఉపాధ్యాయుల భర్తీకి కృషి చేస్తానన్నారు పాఠశాలలో కంప్యూటర్స్ లాప్స్ తదితర అవసరాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పూర్తి చేస్తానన్నారు విద్యార్థులు మంచి ఫలితాలను తీసుకువచ్చి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని విద్యార్థులను కోరారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నవా జ్ ఖాన్. మండల అధ్యక్షులు హమీద్ ఎంపీటీసీ పరుశురాం. కాంగ్రెస్ పార్టీ నాయకులు నుశ్రాతలి.ఎర్ర నరసయ్య .అక్బర్ ఖాన్ సురేష్. జంగం రాజు. నర్సింలు. ప్రభాకర్ . ఏ దుల్. విద్యార్థిని విద్యార్థులు విద్యార్థు తల్లిదండ్రులు.పాల్గొన్నారు.